18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 7 మార్చి 2025 | పేజీలు 10

# శాస్త్రోక్తంగా శాంతి హోమాభిషేకం

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వరుని మహాశివ రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగియడం తో ఉత్సవ మూర్తులకు శాంతి హోమాభిషేక పూజలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. 13 రోజులు పాటు బ్రహ్మోత్సవాల్లో ఉత్సవర్లు కలిగిన దోష నివారణ కోసం శాంతి అభిషేకాలను గురువారం నిర్వహించారు.



మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రతినిత్యం గ్రామోత్సవంలో పాల్గొన్న ఉత్సవ మూర్తులకు ఎలాంటి దోషాలు లేకుండా విశిష్టమైన శక్తిని చేకూర్చేందుకు శాంతి హోమ అభిషేక పూజలను చేపట్టారు. శ్రీకాళహస్తి ఆలయంలో అలంకార మండపం వద్ద ఆలయ అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు

మిగతా 2లో

## పల్లె పండుగలో చేపట్టిన అభివృద్ధి పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

**కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పురోగతిలో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, ఎలాంటి అలసత్వం సహించేది లేదని జూమ్ మీటింగ్ ద్వారా డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నుండి పంచాయతీ రాజ్, డ్వామా, ఎంపిడిఒలు, సంబంధిత అధికారులతో పల్లె పండుగలో భాగంగా మంజూరైన సిసి రోడ్లు పనుల పురోగతిపై వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన గ్రామ అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు పనులపై పురోగతి చూపాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్ష్యం మేరకు సిసి రోడ్ల నిర్మాణం పనులను త్వరితగతిన వేగవంతం చేసి నిర్దేశించిన సమయం లోపు పనులు పూర్తి చేయాలని అన్నారు.



అధిక మండలాలు లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయని పురోగతి చూపించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, డ్వామా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ ఈఈ, డిఈలు, ఏఈలు, ఎంపిడిఓలు, ఎపిఓలు పాల్గొన్నారు.

# అసత్యాలు ప్రచారం చేయకండి

**రైతుల భూములుకు, ఓటేరు భూములకు సంబంధం లేదు**

**శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి.నాయుడు**



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:

తిరుపతి ఓటేరు చెరువుకు, శ్రీకాళహస్తి రైతులుకు ఉన్న భూమిలు వేరు వేరుని రైతులు చెరువును ఆక్రమించు కోలేదని ఓటేరు చెరువును కాపాడుకుంటూ రైతులకు అన్యాయం జరగకుండా వారు కొనుగోలు చేసిన భూమిపై ఎలాంటి అసత్యాలు అబాండాలు వేయవద్దని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు కోరారు. మాపై తిరుపతి సిపిఎం, సిపిఐ నాయకులు అబాండాలు వేయడం సరి కాదని, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులను బ్లాక్ మెయిల్ చేసే విధంగా వ్యవహరించడం తగదన్నారు. శ్రీకాళహస్తిలో ఎస్వీవీ నాయుడు విలేకరులతో మాట్లాడుతూ సిపిఎం నాయకులు నాగరాజు, సిపిఐ నాయకులు మురళి రైతులు భూములపై, తనపై ఆరోపణలు చేయడాన్ని ఎస్సి వి నాయుడు తీవ్రంగా ఖండించారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అధికారులను బ్లాక్ మెయిల్ చేసే విధంగా వ్యవ హరించ డం తగదన్నారు. సర్వే నెంబర్ 376 లో 12 ఎకరాలు 45 సెంట్లు ఓటేరు చెరువు. సర్వే నెంబర్ 370 లో 6 ఎకరాలు 70 సెంట్లు కసిం కాలువ. సర్వే నెంబర్ 377లో 17 ఎకరాల 18 సెంట్లు రైతుల భూములు ఉందని తెలిపారు. చెరువు భూములు వేరే. రైతులు భూములు వేరే అని వివరించారు. 1906 లోనే బ్రిటిష్ వారు తయారు చేసిన ఏ రిజిస్టర్, రిజిస్ట్రీ ఆఫ్ హోల్డింగ్‌లో నమోదయినట్లు, ఇది పుంజ భూమిగా నమోదయిందని తెలిపారు. 1906 నాటి రికార్డును ఎవరూ తారు మారు చేయ లేరని స్పష్టం చేశారు. రైతులు కొన్న భూములు సర్వే నెంబర్ 377లో ఉన్నదని, ఈ భూమిపై ఆరోపణలు చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు కానీ, వెనక ఉండి దుష్ప్రచారం చేయిస్తున్న వారు వాస్తవాలు గ్రహించాలని రికార్డులు పరిశీలించి ఏది చెరువు, ఏది పుంజి భూమి తెలుసు కోవాలన్నారు.

శ్రీకాళహస్తి చెందిన రైతులు సర్వే నెంబర్ 377లో భూమిని కొనుగోలు చేసిన 17 ఎకరాలు 18 సెంట్లు భూమికి సంబంధించి 2004లో ప్రభుత్వం తిరుపతి కోర్టులో అప్పీల్ వేయగా, 2005 లో కేసు డిస్మిస్ అయిందని, మరోసారి కూడా తిరుపతి కోర్టులో కేసు డిస్మిస్ అయినట్లు తెలిపారు. తిరిగి ప్రభుత్వం 2006లో హైకోర్టులో వేయగా

మిగతా 2లో

# సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు పక్కాగా చేపట్టండి

**స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య**

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:

తిరుపతి నగరంలో ఏర్పాటు చేయనున్న సీసీ కెమెరాల ఏర్పాటుకు పక్కగా ప్రణాళికలు సిద్ధం చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న సిటీ ఆపరేషన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డిజైన్ స్టూడియో, గ్లో గార్డెన్, గరుడ వారధి, తదితర ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఆయా ప్రాజెక్టుల ప్రతినిధులు, స్మార్ట్ సిటీ అధికారులతో గురువారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగరంలో ఏర్పాటు చేయనున్న సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా పోలీసు, హెల్త్, ప్రణాళికా విభాగం అధికారుల పర్యవేక్షణలో ప్రణాళికలు రూపొందించాలన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ లో అన్ని విభాగాలకు



మిగతా 2లో

## ప్రొబేషనరీ సబ్ ఇన్‌స్పెక్టర్లకు

# భాధ్యతలు గుర్తు చేసిన ఎస్పీ

**బేసిక్ పోలీసింగ్‌ను, టెక్నోలజీని అందిపుచ్చుకొని ముందుకు సాగాలి**

**సమాజంలో పోలీస్ పాత్ర చాలా ముఖ్యమైనది విలువైనది**

**ఉద్యోగాన్ని ప్రేమిస్తే సంతృప్తిని పొందవచ్చు**

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**



తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:

తిరుపతి జిల్లాకు నూతనంగా వచ్చిన 39మంది ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ వారికి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం ఏర్పాటు

మిగతా 2లో

## పెద్దపంజాణి విద్యా వనరుల కేంద్రాన్ని మూసేశారు

**అనుమతి ఉన్నట్టా? లేనట్టా?**

వివరాలు 4లో



## రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.24 (శుక్రవారం)

సెహరి : 5.10 (శనివారం)

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు పక్కాగా చేపట్టండి

(మొదటిపేజీ తరువాయి)

ఇబ్బంది లేకుండా ప్లాన్ ప్రకారం గదులు కేటాయించాలన్నారు. అలాగే గడువు లోపు పూర్తి నాణ్యతతో నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. డిజైన్ స్టూడియో ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్లో గార్డెన్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గరుడ వారధిలో పెండింగ్‌లో ఉన్న పనులు గడువులోపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈఈ రవి, డిఈలు రాజు, మహేష్, మధు, డీసీపీ మహాపాత్ర, ఏసిపి బాలాజి, ఏఓ రాజశేఖర్, సిఎఫ్ఓ మల్లిఖార్జున, వివిధ ప్రాజెక్టుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఈనెల 14వ తేదీ పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ



ఆవిర్భావ దినోత్సవంలో కార్యకర్తలు అభిమానులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని గూడూరు జనసేన నాయకులు కొణిదల మునిగిరీష్ పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న రోటరీ భవన్‌లో జనసేన పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు చలో పిఠాపురం పోస్టర్లను విడుదల చేశారు నాయకులు ముని గిరీష్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 14వ తేదీ పిఠాపురంలో జరుగుతుందని కార్యకర్తలు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేటేటి చంద్ర నిల్,నయుం ,ఇంద్ర వర్ధన్ ,రాజు వెంకటేశ్వర్లు, జమాల్, చంద్ర ,అవినాష్ శివ, కార్తీక్, రవి ,పవన్, సుమన్, నారాయణ, చంద్ర మున్న, బాబు, కృష్ణయ్య, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మహాసదస్సును జయప్రదం చేయండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని పెద్దపోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహంవద్ద గురువారం బిఎస్పి నాయకులు నాశిన భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో 10.న విజయవాడలోని వెన్యూ ఫంక్షన్ హాల్ ఎన్టీఆర్ కాలనీలో మహానాడు రోడ్డు జంక్షన్‌లో జరిగే ఫంక్షన్ హాల్ బిఎస్పీ కార్యకర్తల మహాసదస్సు జరుగు తుందని. బీస్పీ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కరపత్రాలు ఆవిష్కరించారు. భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ నోట్ల



రాజ్యాన్ని కూలుద్దాం ఓట్ల రాజ్యాన్ని సాధిద్దాం రాజ్యాంగం బద్దంగా జరగా ల్సిన ఎన్నికలు అందుకు విరుద్ధంగా అగ్రకుల మనువాద పార్టీల నాయకులు అక్రమంగా సంపాదించిన నోట్లతో పేద ప్రజల ఓట్లను కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చి అదే రాజ్యాంగాని తుంగలో తొక్కుతున్నారనీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలను వ్యతిరేకంగా పరిపాలిస్తూ సామాజికంగా ఆర్థికంగా ఆర్థికంగా బహుజనులలను మరింత. వెనుకబాటుకు గురిచేయ్యటం జరగుతుందన్నారు. నాయకులు మీజూరు సుబ్రమణ్యం గూడూరు నియోజకవర్గం బీఎస్పీ పార్టీని ఇంచార్జి.గుంట మడుగు వెంకటేశ్వరరాజు గూడూరు పట్టణ అధ్యక్షులుఎల్వీ సుబ్బయ్య బీసీ సంస్వయ కమిటీ గూడూరు నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మయ్య వేమయ్య పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**ఓజిలి,మేజర్ న్యూస్:** పల్లెల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని కూటమి ప్రభుత్వం



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారిందని సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ అటు రాష్ట్ర పాలన సులూరుపేట నియోజకవర్గ పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుందని గుర్రంకొండ ఉప సర్పంచ్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వినోద్ కుమార్ నాయుడు అన్నారు. సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ, మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో అర్జునుడు గ్రామంలోని గిరిజన కాలనీలో సిమెంట్ రోడ్లు కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని గుర్రంకొండ గ్రామ ప్రజలు తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప సర్పంచ్ వినోద్ కుమార్ నాయుడు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి కాజిమేడు గ్రామంలోని గిరిజన కాలనీలో సిమెంట్ రోడ్డు లేవని ఏ ప్రభుత్వం వచ్చిన గిరిజనులలను పట్టించుకునే నాధుడే లేరని ఎన్నో ఏళ్లుగా నరకయాతన అనుభవించామని. కూటమి ప్రభుత్వంలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో గిరిజన కాలనీకిమోక్షం కలిగాయ వారి ఆదేశాల మేరకు సిమెంట్ రోడ్డు పనులకు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ పనిచేస్తుందని కొనియాడారు., ఓజిలి మండలంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా మన ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం కృషి చేస్తానన్నారు.

## శాస్త్రోక్తంగా శాంతి హెూమాభిషేకం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించి, హెూమ పూజలను ఆగ మోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవారు పంచమూర్తుల ఉత్సవ మూర్తులకు వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో వేద మంత్రోచ్ఛరణలు నడుమ విశేష అభిషేకాలను నిర్వహించారు. అనంతరం కలశ ఉద్వాసన చేసి ప్రధాన కలశ జలాలతో



స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం జరిపారు. తదుపరి విశేష అలంకారాలు చేసి ధూప దీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు సమర్పించారు. ఈ విశేష పూజల్లో ఆలయ అధికారులు, బ్రహ్మోత్సవ సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అసత్యాలు ప్రచారం చేయకండి

(మొదటిపేజీ తరువాయి)

2013లో హైకోర్టు కేసును డిస్పోస్ చేస్తూ రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. కోర్టు లోను రైతుల కొనుగోలు చేసిన భూమి పట్టా భూమిని చెరువు కాదని నిరూపణ అయిందన్నారు. తదుపరి అప్పటి రెవెన్యూ మంత్రిని కలిసి మ్యూటేషన్ చేయాలని కోరగా 2014 లో రైతులు విజ్ఞప్తిని పరిశీలించి చేయమని ఆదేశించినట్లు తెలిపారు. 2014లో ఇంప్లిమెంటేషన్ జరిగిందని వివరించారు. ఈ విషయమై అప్పటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అసెంబ్లీలో ఓటేరుచెరువులో ఎవరికైనా ప్రైవేటు రైతులకు పట్టాలు ఇచ్చారని ప్రశ్నించుగా అప్పటి రెవెన్యూ మంత్రి చెరువులో ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని చెప్పడం జరిగిందని తెలిపారు. 2004లో ముఖ్యమంత్రిని కలిసి రైతులు ఉమ్మడి భాగస్వామ్యం మీద ఉన్న జాయింట్ పట్టాను వారి వారి విక్రయ డాక్యుమెంట్లు ప్రకారం సబ్ డివిజన్ చేసి అడంగల్ లో నమోదు చేయ వలసిందిగా విజ్ఞప్తి చేయగా సదరు రైతులు విజ్ఞప్తిని పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ఓటేరు చెరువు వేరే రైతు భూములు వేరే స్పష్టంగా రికార్డు ఉందని ఆ రికార్డును సిపిఎం, సిపిఐ నాయకులు గాని, వెనక ఉండి అబాండాలు వేసి దుష్ప్రచారాలు చేస్తున్న వారు కానీ పరిశీలించుకోవచ్చని తెలిపారు. తమ రైతులు తమ పట్టా భూముల్లో మట్టి తోలుకుంటుంటే చెరువును ఆక్రమిస్తున్నారని అబాండాలు వేయడం తగదని, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులను బ్లాక్ మెయిల్ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఇలాంటివి తగదన్నారు. చట్టపరంగా రికార్డులు పరంగా తమ రైతులను న్యాయంగా తమ భూమి కోసం చేస్తున్న పనులపై బురద జల్లి అసత్యాలు ప్రచారం చేయడం తీవ్రంగా ఖండించారు. ఏదైతే రైతులు చెందిన భూములు ఉన్నాయో ఆ భూముల్లోనే నేషనల్ హైవేకి ఆరు ఎకరాలు పోగా, అందులో నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అది చెరువు భూమి అయి ఉంటే నేషనల్ హైవే వారు చెరువులో రోడ్డు వేస్తారా ? ఎక్కడైనా చెరువులో రోడ్డు వేయాల్సి వస్తే పిల్లర్స్ వేసి కింద నీటి నిల్వకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వంతెన ఏర్పాటు చేస్తారని, అలా కాకుండా రోడ్డు నిర్మాణం చేశారంటే అది పక్కా రైతు భూమిలే కనుక రోడ్డు వేశారని గుర్తు చేశారు. ఎవరికైనా ఎలాంటి అనుమానాలు ఉన్న రికార్డులు పరిశీలించు కోవచ్చు అని స్పష్టం చేశారు. రెవిన్యూకు సంబంధించి అత్యున్నతమైన భూ రికార్డు 1906 బ్రిటిష్ నాటి ఏ వన్ రికార్డులోనే నాడు పుంజు భూమిగా నమోదు అయి ఉందని, అది తమ రైతులు కొన్నారు అని, చెరువును ఆక్రమించుకో లేదుని స్పష్టం చేశారు. ఓటేరు చెరువును కాపాడుకుందామని, చెరువు పరిధిలో లేని రైతుల భూములపై విష ప్రచారాలు మానండి అని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో స్కిట్ మాజీ చైర్మన్ వంజవాకం గురుదశరథన్, టిడిపి నాయకులు సత్రవాడ ప్రవీణ్, అంజూరు రఘురాం, గోగినేని భాస్కర్ నాయుడు, స్వామి, మేకల జయరాం, అంజూరు సుధాకర్, కిషోర్, సర్పంచ్ బాలాజీ నాయుడు, మాజీ సర్పంచ్ హరి నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## ప్రొబేషనరీ సబ్ ఇన్‌స్పెక్టర్లకు భాధ్యతలు గుర్తు చేసిన ఎస్పీ

(మొదటిపేజీ తరువాయి)

చేసి తిరుపతి జిల్లాకు వచ్చిన అందరి ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్‌లకు శుభాకాంక్షలు తెలిపినారు. జిల్లా ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ శిక్షణ అకాడమీలో ప్రధానంగా పోలీసులు బాధ్యతలు గురించి మీరు తెలుసుకుని ఉంటారు. మీరు ట్రైనింగ్ అయినది వేరు, విధులు నిర్వహించేది వేరు, రెండిటికీ చాలా వ్యత్యాసం ఉంటుంది. సమాజంలో పోలీసు పాత్ర చాలా విలువైంది. చాలా ముఖ్యమైనది. పోలీసులను ప్రజలు గమనిస్తూ ఉంటారు. మనం చేసే ప్రతి పని పోలీసు వ్యవస్థకి ఆపాదిస్తారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ ల కు చాలా మంచి పేరుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసులోకి వచ్చినందుకు పోలీస్ డిపార్ట్మెంట్ గర్వపడేలా మీ వ్యవహారశైలి ఉండాలి. పోలీస్ కు క్రమశిక్షణ చాలా ప్రధానం. పోలీస్ విధి నిర్వహణ ఉన్నంతకాలం టైం మెయింటైన్ చాలా ముఖ్యం. కొమ్మలు బాగా ఉంటే చెట్టు బాగుంటుంది. అలాగే మీరు బాగుంటే వ్యవస్థ అంతా బాగుంటుంది. ప్రజలకు సేవ చేయాలనే తపన ఉండాలి. ప్రజలకు పోలీసు మీద చాలా ఇప్పుడు గౌరవం ఉంటుంది. ఒక్కసారి మనం చేసే చిన్న చిన్న పనులు మనకు చాలా మంచి పేరు తెచ్చి పెడుతుంది. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి. ఉద్యోగాన్ని ప్రేమిస్తే-సంతృప్తిగా పొందవచ్చు. నీతి నిజాయితీగా పని చేయాలి ప్రస్తుతం టెక్నాలజీ ఎక్కువైంది. మీరు టెక్నాలజీతో పని చేయాల్సి ఉంటుంది. టెక్నాలజీతో మనం చాలా కేసులను ఛేదించవచ్చు. దాంతోపాటు బేసిక్ పోలీసింగ్ వదిలేయకూడదు. ప్రతి విషయాన్ని తొందరపడి చేయకూడదు క్షుణ్ణంగా పరిశీలించి సీన్ ఆఫ్ అఫెన్స్‌కు వెళ్లి కేసు పరిశోధన చేయాలి. ప్రధానంగా మీ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలి. పరిశోధనలోగాని, ఫీల్డ్ వర్క్‌లో గాని, పరిపాలన సంబంధమైన విషయాల్లో గాని మీ శక్తి సామర్థ్యాన్ని పెంపొందించుకోండి. పరిస్థితులను అందుపుచ్చుకుంటూ సమస్యలను అదుపు చేయగల శక్తి సామర్థ్యాన్ని పెంచుకోవాలి. మీ మీద మీపై అధికారులు నమ్మకం పెంచుకునే విధంగా మీరు ఉద్యోగం చేయాలి. మీరు ఉద్యోగం చేసే దాన్ని బట్టి సమాజంలో మీ విలువతోపాటు అధికారుల దగ్గర మీ విలువ పెరుగుతుంది. మీ ప్రవర్తన, పనితీరు గుర్తుపెట్టుకునే విధంగా పనిచేయాలని సూచించారు. ఎవరైనా పోలీస్ స్టేషన్ కు సమస్యతో వస్తే, ఆ సమస్య నీకు వస్తే ఎలా స్పందిస్తావో అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని సూచించారు. ఎవరిని తక్కువ చేసి మాట్లాడవద్దు. మర్యాదగా మాట్లాడండి, క్రింది స్థాయి ఉద్యోగులతో మంచిగా మాట్లాడి ఉద్యోగం చైపించుకోవాలి. ఈ కార్యక్రమంలో బి.హేమంత్ ట్రైనీ, ఏఓ సురేష్ బాబు, సాధిక్ అలీ ఎస్బిసిఐ, రాజశేఖర్ రెడ్డి ఆర్ఐ, ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.



## పదవి విరమణచేసిన ఉపాధ్యాయుడికి సన్మానం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం అందలమాల గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి గురువారం పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుడు జహంగీర్‌ను ఎంపీడీఓ సిహెచ్ శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. వాకాడు షాదీ మంజీల్లో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నసీం అలి, ప్రధానో ఉపాధ్యాయుడు పిడుగు ప్రవీణ్ కుమార్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శివరాత్రి బాలసుబ్రమణ్యం సిబ్బంది పాల్గొన్నారు.



## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నిడుగుర్తి పంచాయతీ వల్లమేడు గ్రామంలో మరణించిన టీడీపీ కార్యకర్త మల్లాపు వెంకటయ్య కుటుంబానికి గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు వాకాడు మండల టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జ్ నెల్లూరు సుధాకర్ రెడ్డి దహన సంస్కర ఖర్చులకు రూ.5వేలు ఆర్థిక సాయంను ఆ కుటుంబానికి అందజేశారు.



## తుమ్మలగుంటలో మౌలిక వసతులు కల్పించండి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట పంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలని టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బిరుదుల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తుమ్మలగుంట గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం గురువారం ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, రాబోయే ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని నీళ్ల ట్యాంకర్లు రెడీ చేయాలని అలాగే ఇతర మౌలిక వసతులుపై కార్యదర్శిని కోరడం జరిగింది.



## పిచ్చాటూరు తహసీల్దారుగా సుబ్రమణ్యం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు తహసిల్దారుగా టీవీ సుబ్రహ్మణ్యం గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి కలెక్టర్ నుండి ఆయన బదిలీపై పిచ్చాటూరు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. గతంలో ఆయన పిచ్చాటూరులో తహసిల్దార్‌గా పనిచేసిన అనుభవం ఉంది. టీవీ సుబ్రమణ్యం తహసిల్దారుగా పిచ్చాటూరుకు రావడం పట్ల కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన టీవీ సుబ్రమణ్యం మండలంలోని అందరి సహకారంతో రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.



## ఇళ్ల మధ్యలో బ్రాందీ షాపులు నిర్వహించొద్దు

**తడ, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఇళ్ళ మధ్యలో బ్రాందీ షాపులు నిర్వహించవద్దని తడ హరిజనవాడ మహిళలు గురువారం సూళ్లూరుపేట ప్రాభిషన్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, గ్రామస్తుల వివరాల మేరకు మా ఇళ్ళ మధ్యలో బ్రాందీ షాపులు నిర్వహించడం ద్వారా చదువుకొనే పిల్లలకు, మహిళలకు ఇబ్బందిగా ఉంటుందని రాత్రిపూట కంపినిలకు డ్యూటీకి వెళ్లే వారికి ఇబ్బంది ఏర్పడుతుందని ఇళ్ళ మధ్యలో బ్రాందీ షాపులు నిర్వహించడం సబబు కాదని హరిజన వాడలో బ్రాందీ షాపులు నిర్వహించడం ఎంతవరకు న్యాయమని ప్రొబిషన్ ఎస్సై కు వినతి పత్రం సమర్పించారు. అందుకు సానుకూలంగా స్పందించి ఎస్సై ఉన్నత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు.

## మహిళలు ఆత్మ ధైర్యంతో లక్ష్యాలు సాధించాలి

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** మహిళలు ఆత్మ ధైర్యంతో లక్ష్యాలు సాధించాలని డిఆర్‌డిఏ పిడి శ్రీదేవి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని గురువారం చిత్తూరు సంఘ సభ్యులు వేసిన ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి. పిడి మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను చేపట్టాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిలో ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలనదే ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశగా స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని ఆర్థిక స్వాలంబన సాధించాలన్నారు. అనేక సంవత్సరాల క్రితం చేపట్టిన పొదుపు మొక్క నేడు మహా వృక్షమైందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ప్రతి ఒక్క సభ్యురాలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సుబ్బారెడ్డి డిఆర్డిఏ సిబ్బంది జిల్లా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## నష్ట పరిహారంపై గ్రామ సభ

**కోట, మేజర్‌న్యూస్:** మండలం కొత్తపట్నం గ్రామములో గురువారం మధ్యాహ్నం ప్రాంతంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా కొత్తపట్నం రెవిన్యూ గ్రామంలో ప్రభుత్వ భూములు సాగు చేసుకొనుచున్న రైతులకు నష్టపరిహారం చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 43 తేదీ 11-2-2025 ప్రకారము ఒక ఎకరమునకు ఎనిమిది లక్షలు పరిహారం చెల్లించుటకు ఆమోదం తెలిపి ఉన్నారు. దానికి ఇదివరకే సర్వే నిర్వహించి, ఆమోదం పొందిన జాబితాను ప్రచురించుటకు సర్పంచి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ గ్రామసభలో లబ్ధిదారుల జాబితాను ప్రచురించడమైనది. సదరు ప్రకటనపై ఏదైనా అభ్యంతరములు ఉన్న యెడల ఏడు రోజుల లోపు సబ్ కలెక్టర్ వారికి అన్ని ఆధారములతో అర్జీ సమర్పించిన యడల పునః పరిశీలించి తగు న్యాయం చేయగలమని సబ్ కలెక్టర్ గూడూరు వారు తెలిపారు. ఈ గ్రామ సభకు కొత్తపట్నం పంచాయతీ సర్పంచ్ తిరుపాలయ్య, ఎంపిటిసి శేషాద్రి , తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి, నెల్లూరు ఏపీఐఐసీ డిప్యూటీ మేనేజర్ శేఖర్ రెడ్డి, కటారి జయరావు, మండల సర్వేయరు గోపిరెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధులత, గ్రామ రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శి హాజరయ్యారు.




## సారా రహిత సమాజమే ధ్యేయం: ఎస్ఐ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:**

నాటు సార రహిత సమాజమే ధ్యేయమని పెద్దపంజాణి ఎస్ఐ సహదేవి అన్నారు. పెద్దపంజాణి మండలం గంకొండ గ్రామంలో గురువారం నాటు సారా రహిత సమాజం అనే కార్యక్రమాన్ని పెద్దపంజాణి తాహ అనిల్ కుమార్, పుంగనూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్, అటవీ శాఖ అధికారులతో కలిసి పెద్దపంజాణి ఎస్ఐ సహదేవి నిర్వహించారు. నాటు సారా తయారు చేయడం, రవాణా చేయడం మరియు అమ్మడం చేయవద్దని గ్రామస్తులను చైతన్య పరిచి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి తహసిల్దార్ అనిల్ కుమార్, పుంగనూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ మహిళ దినోత్సవం

**ఐరాల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా ఎపిజిఇఎ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అగరంపల్లె లో ఉన్న శ్రీ విగ్నేశ్వర జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు కాణిపాకం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి సింధూర తెలిపారు. ఈ మహిళ దినోత్సవం వేడుకలలో మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే మధ్యాహ్నం 1 గంటకు భోజనం సదుపాయం కలదు. మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం, ఆట పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేస్తారు. మహిళా ముఖ్యఅతిథులను సన్మానిస్తారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులు ఐరాల మండల అభివృద్ధి అధికారిణి ధనలక్ష్మి, కాణిపాకం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. రాజేశ్వరి, ఐరాల మండల సిడిపిఓ నిర్మల, తవణంపల్లి మండల పశు వైద్య అధికారిణి డాక్టర్ లావణ్య, ఐరాల మండల పంచాయతీ విస్తరణ అధికారిణి కుసుమ కుమారి, టి శాంతాదేవి, స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం) జడ్పీ హైస్కూల్ కాణిపాకం టి విజయలక్ష్మి స్కూల్ అసిస్టెంట్ (మ్యాథమెటిక్స్), జడ్పీ హైస్కూల్ కాణిపాకం వారు పాల్గొని మహిళల ఆరోగ్య సమస్యలు, నివారణ జాగ్రత్తలు, జెండర్ ఈక్వాలిటి అంశాల గురించి వివరించనున్నారు. కావున పలువురు మహిళా ఉద్యోగులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి సింధూర కోరారు. ఈకార్యక్రమానికి ఏ భాగ్య మేరీ అధ్యక్షురాలు లలిత కార్యదర్శి శైలజ, కోశాధికారి జిల్లా మహిళా విభాగం వ్యవహరించనున్నారని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.

## బీసీ రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూ

**ఓజిలి, మేజర్‌న్యూస్:**

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్‌కు సంబంధించిన రుణాల ఇంటర్వ్యూలను గురువారం నిర్వహించడం జరిగిందని ఓజిల్ ఎంపీడీవో విజయలక్ష్మి తెలియజేశారు. ఆన్‌లైన్ ద్వారా 271దరఖాస్తులు రావడం జరిగిందని ఈ ఇంటర్వ్యూలకు 160 మంది హాజరవడం జరిగిందని. వారందరికి బ్యాంకర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలియజేశారు. జరుగుతున్న ఇంటర్వ్యూలకు లబ్ధిదారులు హాజరయ్యారని ఆమె తెలిపారు. ఇంటర్వ్యూల అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడుతామని ఓజిలి ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.



## 9న రైతు బజార్ ప్రారంభోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:**

వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పలమనేరు వారి ఆర్థిక సహాయంతో పలమనేరు పరిసర ప్రాంత రైతులు వినియోగదారుల సౌకర్యార్థం రూ.26లక్షలతో నూతనంగా నిర్మించబడిన ఈనెల 9వ తేదీ రైతు బజార్ ఆదివారం ఉదయం 10 గంటలకు పలమనేరు శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డివారి చేతుల మీదగా ప్రారంభించబడును. పలమనేరు పురప్రజలందరూ ఈ అవకాశంలో సద్వినియోగం చేసు కోవాలన్నారు. రైతులు రైతు సంఘాలు ఎస్‌హెచ్‌జి గ్రూపుల వారు వారి యొక్క పంటల ఉత్పత్తులను రైతు బజారులో అమ్ముకోవాలని, గ్రామీణ, పుర ప్రజలు రైతు బజార్‌లో కొనుగోలు చేసి వారిని ప్రోత్స హించాలన్నారు. రైతులు రైతు సంఘాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఎంసీ మార్కెట్ కమిటీ సెక్రటరీ వి.సంజీవ్ కుమార్ తెలిపారు.




**పత్రిక ప్రకటన**

25-2-25 మంగళవారం దినమున దామా నెల్లూరు గ్రామ పంచాయితీలో దేగవారి కండ్రిగ గ్రామ కాపురస్తుడు. పుట్టు గురవయ్య శెట్టి మరియ ఆయన కుమారుడు పుట్టు విజయరాఘవన అనువారు మద్రాసుకు వెళ్ళి తిరిగి వస్తుండగా సాయంత్రం 6:00గం॥లకు బస్‌లో వారి యొక్క హ్యాండ్ బ్యాగ్ మరిచిపోయినారు. ఆ యొక్క బ్యాగ్‌లోపల వారియొక్క రెడ్‌హిల్స్ పట్టణంలో వారికి వున్న ప్లాట్‌కి సంబంధించి డాక్యుమెంట్లు ఉన్నాయి. ఆ యొక్క డాక్యుమెంట్ నెంబరు. 5297 అను ఒరిజనల్స్ పోయినాయి. ఆ యొక్క బ్లాక్ కలర్ బ్యాగ్ ఎవరికి అయిన దొరికిన ఈ క్రింది సెల్ నెంబర్‌కు కాల్ చేసి తిరిగి ఇవ్వవలసినదిగా ప్రార్థన.

సెల్: 8143889979



## మూసేసిన పెద్దపంజాణి విద్యా వనరుల కేంద్రం!

### – అనుమతి ఉన్నట్టా? లేనట్టా?

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** లక్షల రూపాయల ప్రభుత్వ వ్యయంతో నిర్మించిన పెద్దపంజాణి మండల విద్యా వనరుల కేంద్రాన్ని అర్ధాంతరంగా మూసేశారు. నిబంధనల ప్రకారం ఇంజనీరింగ్ అధికారుల సూచన మేరకు ప్రభుత్వ భవనాన్ని మూసివేయాల్సి వుంటుంది. కానీ అందుకు విరుద్ధంగా పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారులు గత ఆరు నెలలుగా మండల విద్యా వనరుల కేంద్రాన్ని ఇలాంటి ముందస్తు అనుమతులు లేకుండా మూసివేసి అక్కడ విధులు నిర్వహించకుండా స్థానిక మండల పరిషత్ కార్యాలయం మిద్దె పైన విధులు నిర్వహించడం గమనార్హం. విద్యా వనరుల కేంద్రం మూసివేత పై స్థానిక అధికారులకు ఎలాంటి సమాచారం లేకపోవడం గమనించదగ్గ విషయం.కాగా స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి సమీపంలో ఉన్న మండల విద్యా వనరుల కేంద్రం ప్రస్తుతం నిఘా కొరవడి పలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని పెద్దపంజాణి మండల విద్యా వనరుల కేంద్రాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## అన్నప్రసాదాల్లో అదనంగా 'వడ'

### - ప్రసాదంను పంపిణీ చేసిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో గురువారం టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలతో కలిసి టిటిడి చైర్మన్ భక్తులకు వడ వడ్డింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్న ప్రసాదం మెనూలో భక్తులకు అదనంగా ఒక పదార్థం వడ్డించాలని ఆలోచన కలిగిందన్నారు. ఈ విషయాన్ని సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా ఆయన అంగీకారంతో వడల వడ్డింపు కార్యక్రమాన్ని గురువారం నుండి ప్రారంభించామన్నారు. ఇప్పటికే భక్తులకు నాణ్యమైన దినుసులతో భక్తులకు రుచికరమైన అన్న ప్రసాదాలు అందిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. భక్తులకు పంపిణీ చేసే వడ తయారీలో శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, పొదీన, సోంపును ఉపయోగించనున్నారు. అన్న ప్రసాద కేంద్రంలో ఇకపై ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 04 గంటల వరకు 35 వేల వడలను భక్తులకు వడ్డించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింతగా పెంచి భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతా రామ్, డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## సీఐఐ తిరుపతిలో జిల్లా కార్యాలయం ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సీఐఐ తన కొత్త తిరుపతి జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవంతో ఆంధ్రప్రదేశ్‌లో దాని అడుగుజాడలను విస్తరించింది, పారి శ్రామిక వృద్ధిని పెంపొందించడానికి ఈ ప్రాంతంలో సభ్యుల నిశ్చితార్థాన్ని బలో పేతం చేయడానికి దాని నిబద్ధతను బలోపేతం చేసింది. సీఐఐ తిరుపతి చైర్మన్ పుష్పిత్ గార్గ్ సీఐఐ తిరుపతి వైస్ చైర్మన్ జగన్నాథ్ సమక్షంలో సీఐఐ సదరన్ రీజియన్ చైర్ పర్సన్ డాక్టర్ నందిని, సీఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ మురళీ కృష్ణ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు. సీఐఐ సదరన్ రీజియన్ చైర్‌పర్సన్ డాక్టర్ ఆర్ నందిని, ఈ చొరవ యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను ఎత్తిచూ పారు: "తిరుపతిలో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ఈ ప్రాంతంలో సీఐఐ సభ్యత్వ నిశ్చితార్థం బలోపేతం అవుతుంది, పరిశ్రమలు సహకరించడా నికి, ఆవిష్కరించడానికి మరియు అభివృద్ధి చెందడానికి బలమైన వేదికను అందిస్తుంది. సీఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ వి మురళీ కృష్ణ, ప్రాంతీయ




అభివృద్ధిని నడిపించడంలో కొత్త కార్యాలయం పాత్రను నొక్కి చెప్పారు. సీఐఐ తిరుపతి జిల్లా కార్యాలయం తిరుపతిని కీలక పారిశ్రామిక కేంద్రంగా మార్చ డంలో కీలక పాత్ర పోషిస్తుంది, అదే సమయంలో ఈ ప్రాం తంలోని వ్యాపారాలు వాటాదా రులకు సమగ్ర వృద్ధి అభివృద్ధికి భరోసా ఇస్తుందని వారు తెలిపారు.



## పన్నులు చెల్లించండి పట్టణ అభివృద్ధికి తోడ్పడండి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పురపాలక సంఘానికి చెల్లిం చవలసిన ఆస్తిపన్ను నీటిపన్ను బకాయిలను ఈ నెలలో చెల్లిం చి పట్టణాభివృద్ధికి తోడ్పడా లని కమిషనర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు ఆయన మాట్లా డుతూ బుధవారం నాడు అధి క మొత్తంలో బకాయి ఉన్న కొత్త ఇండ్లు ప్రాంతంలోనిఒక భవనాన్ని సీజ్ చేశామన్నారు. అధిక మొత్తంలో పన్నులు బకాయి ఉన్న భవన యజ మానులుత్వరితగతిన పన్నులు చెల్లించాలని, లేదంటే వారి భవనాలను సీజ్ చేస్తామని తెలిపారు.

## ఈ- సైకిల్‌తో మహిళ సాధికారత

**కుప్పం, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు నారీ శక్తి- పర్యావరణ హిత సైకిళ్లను గురువారం సాయంత్రం కుప్పం బస్టాండ్ - ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలలో చిరు వ్యాపారులు చేస్తున్న మహిళలకు కడా ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, సి ఈ ఎస్ ఎల్ డెలిగేట్స్ రీతూ పంపిణీ చేశారు. కడా వారు ఈఈ ఎస్ ఎల్ వారితో చేసుకున్న ఒప్పందం మేరకు సి ఈ ఎస్ ఎల్ యొక్క స్త్రీ ప్రోగ్రాం కింద ఎనర్జీ చాంపియన్ లకు ఇ-సైకిల్ ల పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. రూ.40 వేలు విలువ చేసే ఈ -సైకిల్ ను రూ.9,450 రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో అందిస్తున్నట్లు తెలిపారు. సి ఈ ఎస్ ఎల్ యొక్క స్త్రీ కార్యక్రమం కార్గో ఎలక్ట్రిక్ సైకిళ్ల ద్వారా మహిళా స్వయం సహాయక బృందాల నుండి వచ్చిన మహిళా వ్యవస్థాపకులకు స్వచ్ఛ రవాణా, అతి తక్కువ ఖర్చు తో కూడుకున్న పరిష్కారాలను అందించడం ను లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఆంధ్ర ప్రదేశ్ లోని కుప్పం లో 400 మంది ఎస్ హెచ్ జి మహిళలకు ఈ సైకిల్స్ అందిస్తున్నట్టు తెలిపారు. ఈ - సైకిల్ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం, గ్రామీణ మహిళల



వ్యవస్థాపకతను కూడా పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, శాంతిపురం మండల టిడిపి అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, గుడుపల్లి మండల టిడిపి అధ్యక్షులు బాబు నాయుడు, పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ దామోదర్ నాయుడు, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ సోమశేఖర్, మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, మంజునాథ్, బిజెపి నాయకులు శివశంకర్, జనసేన నాయకులు నరేష్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు అనసూయమ్మ, భాగ్యలక్ష్మి త్రిలోక్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో కాలంగి గ్రాయన్ సమస్య.. చెక్ డ్యాం నిర్మించాలని కోరిన ఎమ్మెల్యే నెలవల



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు ప్రదాన మైన త్రాగు నీటి సమస్యకు కారణ మైన కాళంగి గ్రాయన్ స్థానంలో ఒక చెక్ డ్యాముని నిర్మించాలని కోరుతూ సూళ్లూరుపేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డాక్టర్, ఎన్. విజయశ్రీ గురువారం అసెంబ్లీ సమావేశంలో ఈ సమస్యను తీసుకు రావడం జరిగింది. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ పులికాట్ సరసు లోని ఉప్పు నీరు కాలంగి నదిలో కలిసి పోవడంతో ఆ నీరు ఇటు త్రాగడానికి అటు ' వ్యవశాయ సాగు నీరుకి పనిక రాకుండ పోవడంతో సూళ్లూరుపేట నియోజక వర్గం లోని మూడు మండలాల ప్రజలు రైతులు పలు సమస్యలన ఎదుర్కోంటున్నారని అన్నారు. ఈ సమస్య కొన్ని సంవత్సరాలుగా ఉందని అసెంబ్లీ సమావేశంలో కోరారు సమస్యకు పరిస్కారం చెక్ డ్యాము నిర్మాణానికి ఇరిగేషన్ మంత్రి చొరవ తీసుకుని విధులు మంజూరు చేయాలని కోరారు.

## కృష్ణాపురం జలాశయంలో చేపలు పెంచడానికి సహకరించండి

### విప్ వి ఎం థామస్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయంలో చేపలు పెంచడానికి నిధులు కేటాయించాలని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ వి ఎం థామస్ గురువారం జరిగిన శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ కృష్ణాపురం జలాశయంలో కుడి ఎడమ కాలువ ద్వారా 16 చెరువులు ఉన్నాయని, జలాశయం నిండితే మొదట చెరువులకు నీరు నింపడం జరుగుతుందన్నారు. జలాశయంలో ప్రతి ఏటా రెండు లక్షలు నుంచి మూడు లక్షల చేప పిల్లలు పెంపడం జరుగుతుందని, పెంచిన పిల్లలను 16 చెరువులకు చేప పిల్లలు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనివల్ల దాదాపు 100 కుటుంబాలు జీవన సాగిస్తున్నారు. చేపలు పెంచడానికి ప్రభుత్వ స్థలం ఒక ఎకరా ఉందని దీని అభివృద్ధి చేయాలన్నారు. చెరువులలో ముళ్లపదులు



పెరిగిపోయిందని దీని వెంటనే తొలగించాలని, కృష్ణాపురం జలాశయంలో సిబ్బంది లేకుంటే ఇబ్బంది పడుతున్నారని, ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది పదవి విరమణ చెందిన ఉద్యోగులను విధులు నిర్వహిస్తున్నారని వారికి జీతాలు ఇవ్వకుండా పెండింగ్లో ఉందన్నారు. అదేవిధంగా చేప పిల్లలు పెంపకం కోసం మరో ప్రభుత్వ స్థలం ఉందని వాలలు వలలు, బోట్లు వాటికి సంబంధించిన పరికరాలు ఏర్పాటు చేసుకోవడానికి భవనం మంజూరు చేయాలన్నారు. కృష్ణాపురం జలాశయంలో 3000 ఎకరాలకు నీరు పంపడం జరుగుతుంది అన్నారు. జలవనరుల శాఖ మంత్రివర్యులు పరిశీలించి కృష్ణాపురం జలాశయాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# లింగ నిర్ధారణ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవ్


**– తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి మాట్లాడుతూ జిల్లా లోని ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు లాబరేటరీలు లింగ నిర్ధారణ పై ఎటువంటి వాణిజ్య ప్రకటనలు ఇచ్చినా పిసి పి ఎన్ డిటి చట్టం ప్రకారం కఠిన మైన చర్యలు ఉంటాయన్నారు. మొదటి సారి నిబంధనలు ఉల్లంఘించిన కేంద్రాలకు మొదటి తప్పుకు 3 సం ల జైలు, ఈ 50,000 జరిమానా భారత వైద్య మండలి నుండి వారి ధవీ కరణ పత్రం 5 సం ల వరకు తొలగించ బడుతుందన్నారు. తదుపరి లింగనిర్ధారణ కు పాల్పడితే 5 సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా తో బాటు వారి ధృవీకరణ పత్రాన్ని భారత వైద్య మండలి నుండి శాశ్వతంగా తొలగించ బడుతుందన్నారు. జిల్లా లోని పి సి పిఎన్ డిటి చట్టం జిల్లా కలెక్టర్ ఛైర్మన్ షిప్ తో పటిష్టంగా అమలవుతుందని తెలియ జేసారు.

# సూళ్లూరుపేటలో .. కనుమరుగైన ప్రతిపక్షం పార్టీ..!

సూళ్లూరుపేట నియోజక వర్గంలో రెండు సార్లు వైఎస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిలి వేటి సంజీవయ్య విజయం సారించారు. 5 సం.రాలు ప్రతిపక్షంలో ఉంటూ నాయకులకు, కార్యకర్తలకు, అందుబాటులో ఉంటూ ఆరు మండలాలు తిరుగుతూ ప్రతిపక్ష పాత్ర బాగానే పోషించాడు. తరువాత 2019 లో జరిగిన ఎన్నికలో 2వ సారీ బారీ మెజార్టీతో గెలిచిన సంగతి తెలిసిందే. పార్టీ అధికారంలోకి రావడంతో హంగు, ఆర్భాటంతో పరిపాలించాడే కాని తన సామాజిక వర్గానికి మాత్రం వ్యతిరేకంగా ఉంటూ అగ్రవర్ణాల వైపు మొగ్గు చూపాడు. అన్నా విమర్శలు ఎదుర్కొన్నారు. అనంతరం మూడవ సారి ముచ్చటగా ఎమ్మెల్యేగా పోటీ చేసిన సంగతీ తెలిసిందే. అయితే తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేనా పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా తెలుగు దేశం తరుపున మాజీ పార్ల మెంట్ సభ్యులు, నెలవల సుబ్రమణ్యం, కుమార్తె నెలవల విజయ శ్రీ బరిలో నిలవడంతో కిలి వేటికి వెన్నుపోటు తప్ప లేదు. దీంతో డా: ఎన్ . విజయశ్రీ నియోజక వర్గంలోని ప్రజలు ఆమెను ఆశీర్వదించి మంచి మెజార్టీతో గెరిపించి అసెంబ్లికి పంపడం జరిగింది. దీంతో ఈ నియోజిక వర్గంలో మొట్ట మొదటి మహిళా ఎమ్మెల్యేగా విజయం సాధించి అధికార పార్టీలో దూసుకు పోతుంది. ఎన్నికల్లో గెలుపు ఓటమిలు సహజమే కాని పరాజయం పాలైన మాజీ ఎమ్మెల్యే మాత్రం నియోజక వర్గంలోని సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, మండలాల వైపు కన్నెత్తి చూడక పోవడంపై వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ క్రింది స్థాయి నాయుకులు, కార్యకర్తలు, ఆవేదన వ్యక్తం చే స్తున్నారు. ఈ నియోజిక వర్గంలోని మూడు మండలాల్లో ప్రతి పక్షం పార్టీ అయిన వైయస్.ఆర్.కాంగ్రేస్ పార్టీ కనుమరుగై పోయిందని ఎక్కడ చూసిన పట్టణ ప్రజలు గుస గుస లాడుతున్నారు. ఇటీవల పార్టీ అధిష్టానం కొంత మందికి పదవులు కూడ ఇచ్చారు. పదవులు పొందిన వారు పదవులకే పరిమితం కావడంతో ఇటు పట్టణంలో కాని గ్రామీణ ప్రాంతాల్లో కాని నాయకులు, కార్యకర్తలు, దిక్కుతోచన స్థితిలో ఉన్నామని మమ్మలను పలకరించే నాయుకుడే లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**– సూళ్లూరుపేట, మేజర్ న్యూస్**

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దాం

**– జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎం.ఎస్.భారతి**




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 8 వ తేదీ శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో కక్షదారులు పాల్గొని కేసులను రాజీ చేసుకోవాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎం.ఎస్.భారతి పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యాలయం నందు శనివారం జిల్లాలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నిర్వ హణ పై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గౌరవ కేంద్ర న్యాయ సేవ అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మరియు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. బీమారావ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది తెలిపారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 32 బెంచ్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 1997 సంవత్సరం నుంచి జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేయడం జరుగుతుందన్నారు. కోర్టులలో లక్షలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని,ప్రతి మూడు నెలలకు ఒక్కసారి లోక్ అదాలత్ నిర్వహించడం ద్వారా సుమారు 10 నుండి 20 శాతం కేసులు పరిష్కరం అవుతున్నాయని తెలిపారు. రాజి మార్గం లో కేసులు పరిష్కరించుకోవడం వల్ల కక్షదారు లకు సమయము తో పాటుగా, ధనము అదా అవుతుందన్నారు. లోక్ అదాలత్ లో ఇచ్చిన తీర్పు అంతిమ తీర్పుని దాని పై ఆపిల్ కూడా ఉండద న్నారు.10 నుంచి 15 సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరుగుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను కక్షదారులు ఇద్దరు స్నేహపూర్వకంగా రాజీకి వచ్చిన కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. క్రిమినల్,సివిల్ కేసులతో పాటుగా అన్ని రకాల రాజి పడదగ్గ మోటార్ వాహనాల కేసులు,చెక్ బౌన్స్ కేసులు, ఈ పి, డివిసి, ఎం సి బ్యాంక్ కేసులు, బిఎస్ఎన్ఎల్, పి ఎల్ పి మొదలగు కేసులను రాజి చేసుకోవచ్చు అన్నారు.గతం లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 8027 వివిధ రకాల కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. ముందస్తు ఫ్రీ లోక్ అదాలత్ లో క్రిమినల్,సివిల్ 300 కేసులను పరిష్కరం చేయడం జరిగిందన్నారు. కక్షదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎక్కువ కేసులను రాజీ చేసుకోవాలని కక్షదారుల కు చూచించారు.శనివారం నిర్వహించే లోక్ అదాలత్ లో న్యాయ మూర్తులు,న్యాయ వాదులు,రెవిన్యూ, పోలీసు, బ్యాంకు అధికారులు, చిట్ ఫండ్ కంపిణిలు, భీమ సంస్థ ప్రతినిధులు, కక్షదారులు పాల్గొని విజయవంతంగా నిర్వహించి జిల్లాలో ఎక్కువ కేసులు పరిష్కరించి చిత్తూరు జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉండేలా సహకరించాలన్నారు.

# కుప్పం పి.ఈ.ఎస్ మెడికల్ కళాశాల వ్యవస్థాపకులు దొర స్వామి నాయుడు మృతి

**దిగ్భాంతి వ్యక్తం చేసిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** కుప్పం పిఈఎస్ మెడికల్ కళాశాల వ్యవస్థాపకులు దొరస్వామి నాయుడు మృతి తనను తీవ్ర దిగ్భాంతికి గురి చేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.గురువారం బెంగళూరులో తుది శ్వాస విడిచిన స్వర్గీయ దొరస్వామి నాయుడు మృతి పట్ల చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు ఢిల్లీలో తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్య వహిస్తున్న కుప్పంలో.., పి ఈ ఎస్ మెడికల్ కళాశాలను స్థాపించి, ఎందరో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశాడని దొరస్వామి నాయుడు సేవలను కొనియాడారు. ఆయన మృతి తీరని లోటని.., తమలాంటి వారందరికో దొరస్వామి నాయుడు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. దొర స్వామి నాయుడు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చిత్తూరు ఎంపి వెల్లడించారు. సామాజిక దృక్పథం కలిగిన దొరస్వామి నాయుడు సేవలను కుప్పం ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు.

# టీటీడీ చైర్మన్ ఫొటోను వాట్సప్ డిపిగా పెట్టుకొని, శ్రీవారి భక్తులను మోసం చేస్తున్న మోసగాడు అరెస్టు



**తిరుమల మేజర్ న్యూస్:** చైర్మన్ పిఆర్వో అని చెప్పుకుంటూ శ్రీవారి సేవా టికెట్లు, దర్శన టికెట్స్ తీసిస్తానని భక్తులను మోసం చేస్తున్న ఫరూక్ ఏ ప్రసాద్.చైర్మన్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లిన బాధిత భక్తుడు.చైర్మన్ అదేశంతో ప్రాథమిక విచారణ జరిపి పోలీసులకు ఫిర్యాదు చేసిన టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులు. ఫిర్యాదు ఆధారంగా నిందితుడిపై కేసు నమోదు చేసిన టూటౌన్ పోలీసులు. తిరుమల సమాచారం అనే వాట్సాప్ గ్రూపులు ద్వారా భక్తులకు మోసగిస్తున్న వైనం. నిందితుడు నుండి రూ.80 వేల నగదు, 6 సిమ్‌కార్డ్‌లు స్వాధీనం. టీటీడీ అధికారిక వెబ్ సైట్ మినహా మరే ఇతర వెబ్ సైట్ లను , దళారీలను నమ్మి మోసపోవద్దని భక్తులకు పోలీసుల విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కుమారులను పోగొట్టుకున్న తల్లిదండ్రులు

**– శోక సముద్రంలో గట్టు గ్రామం**





**పుత్తూరు, మేజర్ న్యూస్:** తిరుపతి చెన్నై జాతీయ రహదారి పిల్లారపట్టు బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గట్టు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి అయిన మంజునాథ్, లక్ష్మిల ఇద్దరు కుమారులు మొన్న ఓ కొడుకు రవి శేఖర్ (17), మృతి చెందాగా, గురువారం ఇంకో కొడుకు ముని కుమార్ (19)మృతి చెందారు. దీంతో ఆ కుటుంబం గర్భశోకం తో తల్లడిల్లింది.కాగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముని కుమార్ తిరుపతి జిల్లా అమర హాస్పిటల్లో మృత్యుతో పోరాడుతూ గురువారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. దీంతో పుత్తూరు మండలంలోని గట్టు గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. దీంతో గట్టు గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. అయితే గట్టు గ్రామంలో పెద్ద,చిన్న, పేద ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరి సహాయంతో క్షతగాత్రుడైన మునిశేఖర్ కి మెరుగైన వైద్యం కోసం అమర హాస్పిటల్ లో సుమారు 12 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినా ఫలితం లేకపోయిందని గ్రామస్థులు విచారం వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే తిరుపతి చెన్నై జాతీయ రహదారి పిల్లారపట్టు బైపాస్ వద్ద ఆ మలుపు ప్రమాదాలకు పిలుపుగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఇద్దరు బిడ్డల్ని కోల్పోయిన ఆ కుటుంబానికి ప్రభుత్వమైన సహాయం చేస్తుందా...? అని స్థానికులు అంటూ వున్నారు.అలాగే వందన వైన్స్ దగ్గర ఆ ప్రమాద మలుపుకి సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని స్థానికుల అభ్యర్థిస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బిడ్డల్ని కోల్పోయిన మృతుల తల్లిదండ్రులు ఘటనా స్థలం వద్ద న్యాయం తమకు జరగలేదని ధర్నా చేయాలనే ఆలోచనలు ఉండగా , సమాచారం అందు కున్న పుత్తూరు పోలీస్ శాఖ అధికారులు హుటాహుటిన అమర హాస్పిటల్ వద్దకు చేరుకొని ధర్నా ప్రయత్నాన్ని విఫలమైయ్యేలా పుత్తూరు పోలీసులు చర్యలు తీసుకున్నారు. అనంతరం శవపరీక్ష నిమిత్తము పుత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ రోడ్డు ప్రమాదంకు కారణమైన డ్రైవర్ పరారీలో ఉన్నట్టు, నిందితుడి కోసం గాలింపు కోసం ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాలల లైంగిక వేధింపులపై అవగాహన



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పీడియాట్రిక్స్ విభాగంలో గురువారం బాలల లైంగిక వేధింపుల నివారణ అవగాహన నైపుణ్యాలపై జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు ఒక ముఖ్యమైన శిక్షణా కార్యక్రమం నిర్వహించబడిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో బాలల లైంగిక వేధింపులను గుర్తించడం, వాటిని నివారించడం బాధితులకు సహాయం అందించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారని తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో బాలల రక్షణకు కృషి చేయాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం బాలల హక్కులను పరిరక్షించడానికి మరియు వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి ఒక ముఖ్యమైన ముందడుగు అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ పద్మావతి, డిప్యూటీ బాలాజీ , జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి విశ్వనాథ్, పీడియాట్రీషియన్ డాక్టర్ ప్రదీప్, శిక్షణా డాక్టర్ సుప్రజా దేవి సిబ్బంది పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి పూజల్లో టీడీపీ మండల అధ్యక్షుడు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణం లోని మున్సిపల్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన సరస్వతి దేవి పూజ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సుబ్రహ్మణ్యంఆహ్వానం మేరకు గురువారం టిడిపి మండల అధ్య క్షులు మాధవ రెడ్డి పాల్గొన్నారు అనంతరం అరడిగుంట పంచాయితీ కీలకిరి గ్రామస్తుల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో నిర్వహించిన పూజ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, నాయకులు గంగాధర్, రమణ, శంకర, మణి, హరి, మురగా, రాంబాబు మరియు అరడిగుంట పంచాయితీ టిడిపి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఫలించిన తుంబపాలెం గిరిజనుల విన్నపాలు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని తుంబ గ్రామపంచాయితీ నందు యానాది కులం చెందిన గిరిజనులు గత నెల 21 తారీకున చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు ద్వారా చిత్తూరు జిల్లా కలెక్టర్‌కి, చిత్తూరు జిల్లా అటవీ శాఖ అధికారి మేడమ్, తుంబ గ్రామ పంచాయతీ పరిధిలో రిజర్వుడ్ ఫారెస్ట్ లో ఉన్న కొత్తచెరువు నందు చాపలు పట్టుకుని జీవనాధారం చేసుకొనుటకు వినతిపత్రం ఇవ్వగా భరణి మేడం స్పందించి నిన్నటి రోజున తుంబ గ్రామంలోని కొత్త చెరువు ప్రాజెక్టును సందర్శించి, గ్రామంలో ఉన్న యానాదులతో మాట్లాడి చెరువులో చేపలు పట్టు కొని జీవనం చేసుకొనుటకు అటవీ శాఖ నిబంధనలకు లోబడి గుర్తింపు కార్డులతో కూడిన అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా గిరిజనులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తుంబ గ్రామ సర్పంచ్ ఉష్రశ్రీ, ఉప సర్పంచ్ చిరంజీవి, అటవీ శాఖ మోహన్ మురళి, బీట్ గార్డులు గణేష్, సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు గురు స్వామి యాదవ్, గోవిందయ్య, గిరిబాబు, వీరప్ప, శంకర్, ఎర్రప్ప, గుర్రమ్మ, భాస్కర్, గిరిజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి సైన్స్ ఇన్స్పైర్ అవార్డుకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక





**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జిల్లాస్థాయి సైన్స్ ఇన్స్పైర్ అవార్డుకు వెదురుకుప్పం మం డలం దేవలంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యా ర్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గుణశేఖర్ తెలిపారు. 2024-2025 సంవత్సరానికి జిల్లాస్థాయిలో నిర్వహించే సైన్స్ ఇన్స్పైర్ అవార్డుకు దేవళంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఎస్ బ్రాహ్మణి, బి సుజన, కె పూజిత విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ తెలిపారు. చిత్తూరు జిల్లా నుండి 311 మంది విద్యార్థులు ఎంపిక చేయడం జరిగిందని, ఎంపికైన విద్యార్థులు అందరూ జిల్లా స్థాయిలో జరిగే సైన్స్ ఇన్స్పైర్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రాధాన్యత గల ప్రాజెక్టును ఎంపిక చేయడంలో కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులను కరస్పాండెంట్ గుణశేఖర్ అభినందించారు.

## రెండో పెళ్లి చేసుకున్న వ్యక్తి అరెస్టు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** టీ కే ఎం పేట హరిజనవాడ గ్రామంలోని పి. కృష్ణయ్య, కుమారుడు పి. రవీంద్ర బాబు అతను 2013 సంవత్సరంలో కార్వేటి నగరం పెద్ద హరిజనవాడ గ్రామంలోని లేట్ కె. వేలయ్య అను ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకొని, ఒక కొడుకు ఇద్దరు కూతుర్లకు జన్మనిచ్చి, తన భార్యను మోసంచేసి, అదేగ్రామంలో నివాసం వుండే ఎలుమలై కుమార్తె అయిన కాంచన అనే ఇంకొక అమ్మాయికి మాయమాటలు చెప్పి ఆమెను కూడా డబ్బులకోసం రెండవ పెళ్లి చేసుకున్నాడు. అంతట తన మొదటి భార్య అయిన భాగ్యలక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు కార్వేటినగరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి రవీంద్ర బాబుని అరెస్ట్ చేసి రేమాండ్ కు తరలించడమైనది. ఎస్ ఐ రాజ్ కుమార్ తెలిపారు.

## దివ్యచక్రవాహనం విరాళం



**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంకు కడపకు చెందిన ఉదయ్ రెడ్డి యునైటెడ్ టివిఎస్ జూపిటర్ షోరూం నుంచి నూతన 1,15000 రూపాయలు విలువచేసే నూతన మోడల్ టివిఎస్ జూపిటర్ దివ్య చక్రవాహనంను ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ చేతులు మీదకు విరాళంగా అందజేశారు. ఈ విరాళ ధాతకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, సూపర్ డెంట్ కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

# సరఫరా గొలుసు స్థిరత్వంలో శ్రీసిటీ కీలక పాత్ర

**- ఇండియా-జపాన్ వ్యాపార సమావేశంలో శ్రీసిటీ ఎండీ**




**తడ (శ్రీసిటీ), మేజర్‌న్యూస్:** న్యూఢిల్లీలోని ఫిక్కీ కార్యాలయంలో జరిగిన 48వ ఇండియా-జపాన్ బిజినెస్ కోఆపరేషన్ కమిటీ (ఐ జె బి సి సి), జపాన్-ఇండియా బిజినెస్ కోఆపరేషన్ కమిటీ (ఐ జె బి సి సి) ఉమ్మడి సమావేశంలో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రసంగించారు. పరిశ్రమ, ప్రాంతీయాభివృద్ధికి ఇండియా-జపాన్ వ్యూహాత్మక భాగస్వామ్యంపై జరిగిన ఈ సమావేశానికి జపాన్ నుంచి ఉన్నతస్థాయి పారిశ్రామిక ప్రతినిధులు హాజరయ్యారు. "భవిష్యత్తు కోసం సుస్థిర సరఫరా గొలుసు వ్యవస్థను నిర్మించడం" అనే ప్లీనరీ సెషన్‌లో మాట్లాడిన డా. రవీంద్ర సన్నారెడ్డి, జపాన్ కంపెనీల సరఫరా గొలుసు స్థిరత్వ ప్రోత్సాహక కార్యక్రమంలో శ్రీసిటీ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. దేశంలోనే రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా, శ్రీసిటీలో ఇప్పటికే ఇసుజు, యూనిచార్మ్, డైకిన్, టీ.హెచ్.కే వంటి 31 జపనీస్ కంపెనీలు, వాటికి విడిభాగాలు సరఫరా చేసే పలు పరిశ్రమలు ఉన్నాయన్నారు. శ్రీసిటీలో ఓ.ఈ.ఎం. కంపెనీలు, టైర్-1 టైర్-2 విడిభాగాల సరఫరా పరిశ్రమలు ఒకే చోట ఉండటం వలన సమర్థత పెరిగి, ఉత్పత్తి లాజిస్టిక్స్ మరింత సులభతరం అవుతున్నాయన్నారు. పరిశ్రమ, విద్య, స్థిరమైన అభివృద్ధి శ్రీసిటీ దార్శనికతకు తార్కాణమని ఆయన స్పష్టం చేశారు. గత మూడు నెలల్లో హిరోషిమా, టొయామా, ఎహిమే ప్రాంతాల నుండి పలువురు జపనీస్ ప్రతినిధులు శ్రీసిటీని సందర్శించారని చెబుతూ, ఇది ఆ దేశానికి చెందిన పారిశ్రామిక సంస్థలు శ్రీసిటీకి ఇస్తున్న ప్రాముఖ్యతను తెలియచేస్తోందని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం ముందంజలో ఉందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పెట్టుబడిదారులకు సత్వర అనుమతులు, ఇతర పలు ప్రయోజనాలు అందించడం ద్వారా శ్రీసిటీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జపాన్ భారత రాయబారి ఓనో కెయిచీ, భారత జపాన్ రాయబారి శిబి జార్జ్ (వర్చువల్ గా), ఐ జె బి సి సి చైర్మన్ ఒంకర్ ఎస్. కన్వార్, ఐ జె బి సి సి చైర్మన్ తత్సుఓ యాసునాగా, జపాన్ ఎకనామిక్, ట్రేడ్ మరియు ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ గాకు యోడా మరియు పలువురు ఉన్నత స్థాయి పారిశ్రామిక ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 1966లో స్థాపించబడిన ఐజెబిసిసి, ఇండియా-జపాన్ వాణిజ్య, పెట్టుబడి, సాంకేతిక సహకారాన్ని ప్రోత్సహించే ప్రముఖ వేదికగా కొనసాగుతోంది. ఫిక్కీ భారత వ్యాపార రంగ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ, అంతర్జాతీయ వాణిజ్య భాగస్వామ్యాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్తోందని వ్యక్తం చేశారు.



## మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అరెస్ట్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, నగరి డిఎస్పి పర్యవేక్షణలో, కార్వేటినగరం సీఐ హనుమంతప్ప ఆద్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని 16 పోలీస్ స్టేషన్ లలోని సుమారు 31 కేసు లలో దొంగతనాలు, గంజాయి, మర్డర్ కేసులలో ముద్దాయిగా ఉన్నటువంటి అవినాష్యయ అనే మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ను కార్వేటినగరం ఎస్సై రాజ కుమార్ కార్వేటినగరం పోలీస్ స్టేషన్ సిబ్బంది అయిన రాజశేఖర్, లోకనాథం మరియు యువరాజ్ లతో కలిసి ఉతుకోట వద్ద అరెస్ట్ చేసి, కోర్ట్ నందు హాజరుపెట్టడమైనది. అవనాక్షయ పైన పలు కేసులలో నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా వున్నది. అతని అరెస్ట్ లో ప్రతిభ కనబరచిన కార్వేటినగరం సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## టీడీపీ నేత వంశీ జన్మదిన వేడుకలు



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని గుంతూరు గ్రామానికి చెందిన సర్పంచి ద్రాక్షాయని కుమారుడు మండల తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ అధ్యక్షులు భాష్యం వంశి పుట్టినరోజు వేడుకలు వజ్రాలపురం బోయ కొండ గంగమ్మ ఆలయ పరిధిలో పార్టీ నాయ కులు అభిమానుల మధ్య గురువారం ఘనంగా జరుపుకున్నారు. మొట్టమొదటగా వజ్రాలపురం బోయకొండ గంగమ్మ తమ కుటుంబ సభ్యులతో దర్శనం చేసుకుని, అర్చకులు వంశి పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి వంశీకి పూలమాలలు వేసి శాలువాలు కప్పి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తదుపరి మధ్యాహ్నం అక్కడికి విచ్చేసిన వారికి విందు భోజనాలు, మజ్జిగ,మంచినీటి సౌకర్యాలు కల్పించారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు భాష్యం వంశీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పైపాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పైపాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షులు, కుప్పం నియోజకవర్గ ఇంచార్జి పి.ఎస్.మునిరత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియచేసి పాఠశాల అభివృద్ధికి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, తెలుగు యువత నాయకులు చెక్కునత్తం మణి, జెకె సంతోష్, కనకరాజు, భర ణి, గోవిందస్వామి, మాజీ సర్పంచ్ ఉమామహేశ్వరి, ఎంపీటీసీ ఆర్ము గం, పాఠశాల చైర్మన్ దామోదరం మరియు,స్థానిక, నాయకులు,ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రీ సర్వేను త్వరితగతిన చేపట్టాలి : ఆర్డీఓ భవాని



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** రీ సర్వేను త్వరితగతిన చేపట్టాలని పలమనేరు ఆర్డీవో భవాని అన్నారు గురువారం మండ లంలోని లద్దిగం పంచా యతీ గ్రామాల్లో చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని ఆర్డీవో భవాని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీలోని గ్రామాలలో 729 మంది ఖాతాదారులు ఉన్నారని వారిలో 65 మంది చనిపోగా 165 నోషనల్ కింద పట్టాయి అన్నారు వాటిని ఆధారాలు అధికారుల దృష్టికి తీసుకువస్తే వారందరికీ పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు ప్రతి రైతు పాసు పుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు పుస్తకం రేషన్ కార్డు ఆన్లైన్ వచ్చే వన్ బి అడంగల్ రెండు కలర్ ఫోటోలు ఆయా సచివాలయాల్లో అందించి తమ వ్యక్తిగత సమాచారాన్ని నమోదు చేయించుకోవాల న్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ హనుమంతు మండల సర్వేయర్ గుణశేఖర్ సచివాలయ సర్వేయర్లు తహసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కృత్తిక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో కృత్తిక సందర్భంగా ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాగునీటి నాణ్యతను పరిశీలించిన ఎంపీడీఓ

**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ పీ ఆర్ కుమార్ గురువారం మొరసనపల్లి గ్రామంలో పర్యటించి ప్రజలకు సరఫరా చేయబడుతున్న త్రాగునీటి నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా త్రాగునీటి నాణ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంక్ శుభ్రం చేసి నీటిని సరఫరా చేయునపుడు సచివాలయంలో అందుబాటులో ఉన్న టిడిఎస్ పరికరం ద్వారా నీటిలోని క్లోరిన్, ఫ్లోరైడ్ మరియు టిడిఎస్ లను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేయాలని సచివాలయంలోని ఏ.ఎన్.యంలు, ఇంజినీరింగ్ సహాయకులు, పంచాయతి కార్యదర్శులకు తెలియజేసారు. ప్రస్తుతం అంటువ్యాధులు ప్రబలకుండా అరికట్టడంలో నీటి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయడం అనేది చాలా అవసరం అని ఎంపీడీవో తెలియజేసారు. దీనిపై శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నీటి నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేసే కార్యక్రమం చేపట్టబడుతుందన్నారు. ప్రజలు కూడా దీన్ని ఆవస్యకతను గుర్తించి నీటి నాణ్యతలో లోపాలు గుర్తించిన్నట్లయితే సచివాలయ సిబ్బందికి తెలియజేసి నీటి నాణ్యతను పరిశీలింపజేయాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏ ఆర్ స్వాతి,టిడిపి లీడర్లు సుగుణమ్మ, నారాయణ స్వామి, చెంగప్పస్వామి, ఉపాధ్యాయులు, ఏ ఎన్ యం, అంగన్వాడి సిబ్బంది, ఫీల్డు అసిస్టెంట్ హరి తదితరులు పాల్గొన్నారు.



# చల్లా బాబును కలిసిన వడ్డెర సంఘం నాయకులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం లోని వడ్డెర సంఘ నాయకులు గురువారం పుంగునూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వడ్డెర ఓబన్న విగ్రహానికి పుంగనూరు నందు స్థలాన్ని కేటాయించాలని కోరారు ఆయన స్పందిస్తూ త్వరలోనే పుంగునూరు నందు స్థలాన్ని పరిశీలించి కేటాయిస్తామని హామీ ఇచ్చారని వడ్డెర సంఘ నాయకులు తెలిపారు మా నాయకుడు చల్లా రామచంద్రారెడ్డికి మా వడ్డెర సంఘం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దేరంగుల నారాయణ పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు సాతల సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షుడు దేరంగుల రమేష్ చౌడేపల్లి మండల ఉపాధ్యక్షుడుదేరంగుల జయకుమార్ చౌడేపల్లి మండలం కోశాధికారి చిన్న రెడ్డప్ప బత్తుల చంగల్ రాయప్ప ఎస్ ఆదినారాయణ రాళ్ల ప్రవీణ్ కుమార్ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరిన రిటైర్డ్ తహశీల్దార్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి జనసేన పార్టీలో రిటైర్డ్ తాసీల్దారు చిట్టతూరు చంద్రశేఖర్ రావు జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జన సేన పార్టీ నాయకులు కొట్టిడి మదు శేఖర్ ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. చంద్రశేఖర్ రావుకి శ్రీకాళహస్తి పట్టణం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో వినుత కోటా జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూలో ఎమ్మార్వోగా ఉన్న అనుభవంతో పార్టీ బలోపేతానికి, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చంద్రశేఖర్ రావు తెలిపారు. తాసీల్దారుగా పనిచేసిన అనుభం ఉన్న వారు పార్టీలో చేరడం శ్రీకాళహస్తిలో పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని వినుత సంతోషాన్ని వ్యక్తం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, నాయకులు కొట్టిడి మదుశేఖర్. తొట్టంబేడు ఇంఛార్జి పేట చంద్రశేఖర్, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు లక్ష్మి, రాజ్య లక్ష్మి, వెంకట రమణ యాదవ్, దుమ్ము రాయల్, తదితరులు పాల్గొన్నారు.



# అమర్ నాథ్ రెడ్డి పై చర్యలు తీసుకోని, మా భూమి ఇప్పించండి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** అర్బన్ మండలం మంగళం రెవెన్యూ దాఖలు సర్వేనెంబర్ 78/2, 78 /టు బి వన్ లో ఉన్న మా తాతగారు అయినటువంటి ఎరుకులకృష్ణయ్య పొలం నందు బాగా పరిష్కారంలో భాగంగా నా భర్త అయినటువంటి శంకరయ్య, మా బావగారు సురేంద్ర పేరు మీద రెండు ఎకరాల పొలం పత్రాలు ఉన్నాయని, దానిపైన బ్యాంకులో లోను కూడా తీసుకోవడం జరిగిందని అయితే అమర్ నాథ్ రెడ్డి, కిరణ్ లు తనని మోసం చేశారని తనకు న్యాయం చేయాలని బాధితురాలు పావని గురువారం మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిరణ్ , అమర్ నాథ్ రెడ్డిలు రాజారెడ్డి అనే అతని దగ్గరికి తీసుకెళ్లి తన వద్ద ఉన్న పొలం కు సంబంధించిన పత్రాలుతో 2024వ సంవత్సరం 6 నెలలో నా దగ్గర సంతకాలు పెట్టించుకుని డెవలప్మెంట్ అగ్రిమెంట్ చూసుకోవడం జరిగిందని, అయితే ఆ తరువాత ఇంతవరకు నాకు ఎటువంటి అగ్రిమెంట్ ప్రకారం న్యాయం జరగలేదని, తన పొలం దగ్గరికి వెళితే, కులం పేరుతో దూషించి తన పైన దౌర్జన్యానికి దిగుతున్నారని, జరిగిన సంఘటనపై తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో అమర్నాథ్ రెడ్డి, కిరణ్, రాజిరెడ్డిలపై కేసు నమోదు చేస్తానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపైన రెవెన్యూ అధికారులు పోలీసు వారు స్పందించి న్యాయం చేయాలని ఆమె కోరారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** బాలాజీ కాలనీ వద్ద వెలిసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయి వ్రతం, కుంకుమార్చనలు, అన్నదానం నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించారు, భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెనుమూరు పోలీస్ స్టేషన్‌కు భవనం నిర్మించాలి .. ఎస్ఐని నియమించాలి

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరులో పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ నియమించాలని, నూతన భవన నిర్మాణం చేపట్టాలని హెూమ్ మంత్రి అనిత కు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేసారు. గురువారం ఆయన పెనుమూరు విలేకరులకు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. పెనుమూరులో చాలా రోజులుగా ఎస్సై లేక పోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఈ మార్గంలో తరచూ ఎర్ర చందనం అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపించారు. అలాగే చావడి స్థలంలో పోలీసు స్టేషన్ భవనం నిర్మాణం చేయాలని కోరారు. గతంలో పోలీస్ స్టేషన్ చావడి భవనంలో ఉన్నదనీ తెలిపారు. అక్కడ నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఆ సమయంలో స్టేషన్ ను తహశీల్దారు కార్యాలయం పక్కన ఉన్న చిన్న భవనంలోకి మార్చారని అన్నారు. అయితే స్థానిక వైసిపి నేత ప్రోత్సాహంతో చావడి స్థలం పూర్తిగా అగ్రికల్చర్ శాఖ వారికి కేటాయించాలని ఒక వ్యక్తి కోర్టుకు వెళ్లి పోలీస్ స్టేషన్ నిర్మాణంపై స్టే తెచ్చారని తెలిపారు. తరువాత కేసు వాపసు తీసుకున్నారని, అయినా నిర్మాణం చేపట్టలేదని అవేదన వ్యక్తం చేసారు. చావడి స్థలం మొత్తం 48 సెంట్లు ఉందని అందులో 16 సెంట్లు అగ్రికల్చర్ శాఖకు ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి మొత్తం స్థలాన్ని కబ్జా చేయడానికి ఒక వైసిపి నేత ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాబట్టి చావడి స్థలంలో ఉన్న 48 సెంట్ల స్థలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని సుధాకర్ రెడ్డి కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోనే క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. మండలంలోని సొరకాయలపాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం పదవతరగతి వీడ్కోలు సమావేశానికి, సరస్వతి పూజా కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17 నుండి 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తుందని దాన్లో భాగంగా సొరకాయలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 17 మంది పరీక్షలు రాస్తున్నారని, ప్రతి ఒక్క విద్యార్థి ఏకాగ్రత కలిగి చదివిన విద్యను పరీక్షలు రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు, గురువులకు మంచిపేరు తేవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారని ఆమె అన్నారు ప్రైవేట్ పాఠశాలల్లో ఇరుకైన గదుల్లో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అదేవిధంగా అధిక ఫీజుతో తల్లిదండ్రులకు భారంగా మారుతోందన్నారు. ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి విద్య ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా రూపుదిద్దుకుంటుందన్నారు. అనంతరం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జయసుధ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు కొరతగా ఉందని ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లి పోస్టులను మంజూరు చేయాలని కోరారు. స్పందించిన సుధారెడ్డి త్వరలో సమస్య పరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి,చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్నబాబు, మండల టీడీపీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, సునీల్ యాదవ్, ముని రామిరెడ్డి, జేడీ జగన్ రాయల్, ఢిల్లీ నాథ్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** తాగునీటి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పీలు, పంచాయతీ కార్యదర్శులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. తాగునీటి సరఫరా, పైప్లైన్ లీకేజీ, నాణ్యమైన మంచినీరు సరఫరా, నీటి ట్యాంకుల శుభ్రత, ట్యాంకులను పరిసరాలను కూడా పరిశుభ్రంగా వుండే విధంగా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పారిశుద్ధ్య నిర్వహణ లోపాలు ఏవైనా ఉన్నట్లయితే వెంటనే అధికారులు దృష్టికి తీసుకురావాలని, ఆరోగ్యశ్రీ వివరాలను హౌస్ హెూల్డ్ డేటాలో అనుసంధానం చేయాలని, అన్ని సర్వే కార్యక్రమాలలో సచివాలయ సిబ్బంది చురుకుగా పాల్గొనాలని ఎంపీడీవో తెలిపారు. క్రాష్ ప్రోగ్రామ్ ద్వారా అన్ని గ్రామాలలో తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ హేమలత తెలిపారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎటువంటి పరిస్థితుల్లోనూ ఎవరు నిర్లక్ష్యం, ఆలస్యం చేయరాదని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ,పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ హేమలత, పంచాయతీ కార్యదర్శులు,వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వా%శీ%పల్లి కాలంపల్లి ఎస్టి కాలనీలో వడమంజి చెంచయ్య తండ్రి పేరు గంగయ్య వయసు 37 గురువారం ఉదయం పొలం దగ్గరికి వెళ్లారు. అనుకోకుండా కరెంట్ షాక్ తగిలి మరణించారు వెంటనే విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రవి నాయక్ సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేసి మృతి దేహాన్ని పోస్టుమార్టంకు పంపించారు.

# ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేయండి

**పెనుమూరు, మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై వారాంతపు సమావేశం పెనుమూరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, ఇతర సిబ్బందికి వారాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు క్లస్టర్ సహాయ పథక సంచాలకులు బి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలానికి కేటాయించిన వేతనదారులు గ్రామపంచాయతీల్లో నిర్దేశించిన విధంగా పని చేయాలని సూచించారు. అలాగే, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పారం ఫండ్ పనులను ప్రతి గ్రామపంచాయతీలో ఈనెల మార్చి లోపు కనీసం పది పనులను పూర్తిచేయాలని, ఏప్రిల్ నుండి జూన్ వరకు అదనంగా మరో పది పనులు పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి పనిలో కనీసం పది మందిని చేర్చాలని, సరాసరి వేతనం రూ. 300కు తగ్గకుండా చూడాలని తెలిపారు. అలాగే, సోక్ ఫీట్స్ పశువుల షెడ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ప్రోగ్రాం అధికారి కే. గుణశేఖర్, జూనియర్ ఇంజనీర్ అనూష, సాయికేతక సహాయకులు పరదేశి, వినోద్, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 8 న అగరంపల్లె లో ఉచిత కుట్టు మిషన్ శిక్షన తరగతులు ప్రారంభం

**ఐరాల మేజర్‌న్యూస్:** " హీరో" సమస్థ . ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది హీరో స్వచ్ఛంద సేవా సమస్థ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం పర్వదినాన్ని పురస్కరించుకుని ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులుప్రారంభించడం జరుగు జరుగుతుందని హీరో స్వచ్ఛంద సేవాసంస్థ ఛైర్మెన్ పరదేశి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాలమహిళలయువతులు లకు 9 నెలలు పాటు ఉచితముగా టైలరింగ్( కుట్టు ) శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్నమన్నారు. శిక్షణ పూర్తయిన తరువాత వారికి ఉపాధి క్రింద మహిళా గార్మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ఈ సువర్ణ అవకాశమును సద్వినియోగం చేసుకోవలసినదిగా హీరో సమస్త చైర్మన్ కోరారు. జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కుట్టి శిక్షణా కేంద్రం ప్రారంభించబడును అని అన్నారు. మిగిలిన పూర్తి వివరాలకు కోసం ఈక్రింది తెలిపిన మొబైల్ నెంబరును 9014385038 సంప్రదించాలని వారుకోరారు.

# హెల్మెట్ ధరించండి... ప్రాణాలు కాపాడుకోండి




**గుడిపాల, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యం.ఎస్. భారతి తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి యం.ఎస్.భారతి పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం గుడిపాల మండలం, ఆరుల్ పురం గ్రామం నందు స్వచ్ఛంద నిర్వాహకులు డాక్టర్ జాషావాతో కలసి పేదలకు హెల్మెట్లను పంపిణీ, హెల్మెట్ వాడకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జడ్జి మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. హెల్మెట్ ధరించకపోవడంతో ఎక్కువ మంది ప్రమాదాల్లో మరణిస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలలో 90శాతం ద్విచక్ర వాహనం నడిపే వారి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయా ణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రమాదలలో ఎవరైతే మరణిస్తున్నారో వారి ప్రాణాలే కాకుండా కుటుంబంలో వారిపై ఆధార పడి జీవిస్తున్న వారి జీవితాలను కాపాడవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ద్వచక్రవాహనాలని నడపాలన్నారు. అప్పుడే రోడ్డు ప్రమాదాలు నివారించ వచ్చునని తెలిపారు. ఎన్‌జిఓలు ముందుకు వచ్చి 300 మందికి పేదలకు హెల్మెట్‌లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని, మిమ్మల్ని అందరిని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# మార్చి 8 నుండి తుడా టవర్స్ వేలంకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ నిర్మిస్తున్న తుడా టవర్స్‌కి మార్చి 8వ తేదీ నుండి వేలం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తెలిపారు. గురువారం ఉదయం నిర్మాణంలో ఉన్న తుడా టవర్స్‌ని ఇంజినీరింగ్ అధికారులతో పరిశీలించి, వేలం నిర్వహణపై తుడా కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ తిరుపతి నగరంలోని రాయలచెరువు రోడ్డులో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ తుడా టవర్స్ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా 3.6ఎకరాల స్థలంలో నిర్మిస్తున్నామని అన్నారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 13 అంతస్థులలో తుడా టవర్స్ నిర్మాణం జరుగుతోందన్నారు. గ్రౌండ్, ఒకటవ అంతస్థుల్లో 27 దుకాణాలతో వాణిజ్య సముదాయాలు, రెండు,మూడు, నాలుగు అంతస్థులలో ఆఫీస్‌ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా 2,3,4 బెడ్ రూమ్ ఫ్లాట్స్ నిర్మిస్తున్నామన్నారు. నివసించేందుకు 230 ప్లాట్లు ఉంటాయని, అందులో 46 డబుల్ బెడ్ రూమ్స్, 152 ట్రిబుల్ బెడ్ రూమ్స్, 32 నాలుగు బెడ్ రూమ్స ఫ్లాట్స్ ఉంటాయని అన్నారు. మార్చి 8 వ తేదీ 2,3 అంతస్తులకు, 9వ తేదీ 4,5, అంతస్తులకు, 10 వ తేదీ 6, 7 అంతస్తులకు, 11 వ తేదీ 8,9 అంతస్తులకు, 12వ తేదీ 10, 11 అంతస్తులకు ఉదయం 10 నుండి 1 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు వేలం నిర్వహిస్తామని అన్నారు. తుడా టవర్స్ నందు మోడల్ ఫ్లాట్, గ్యాలరీ ఏర్పాటు చేశామని చూడొచ్చన్నారు. ప్రైవేట్ నిర్మాణాలకు దీటుగా నాణ్యమైన మెటీరియల్ ఇందులో వినియోగించామన్నారు. ఈ తుడా నగరంలో మధ్యలో ఉండడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ పరిశీలన, సమావేశంలో కార్యదర్శి వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర ఉన్నారు.



# 23 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారిపై అక్రమంగా రవాణా చేస్తున్న 23 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకుని, దానికి కారణమైన ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసి, ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జె.బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ బి.సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ టి.విష్ణువర్ధన్ కుమార్ టీమ్ బుధవారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టారు. ఇందులో భాగంగా అటవీ అధికారులు ఎఫ్ఆర్ఓ ఎస్.మాల్యాద్రి,ఎఫ్బీఓ ఆదిశేషయ్యల సహకారంతో నెల్లూరు-గూడూరు జాతీయ రహదారి చవటపాళ్యం వద్దకు చేరుకుని వాహనాలు తనిఖీ చేపట్టారు. ఆ మార్గంలో ఒక బొలేరో వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీ చేసే ప్రయత్నం చేయగా, అందులోని ముగ్గురు వ్యక్తులు పారిపోసాగారు. వారిని వెంబడించి టాస్క్ ఫోర్సు సిబ్బంది పట్టుకోగలిగారు. వాహనంలో 23 ఎర్ర చందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని చిత్తూరు జిల్లా వాసులుగా గుర్తించి అరెస్టు చేశారు. వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు పాల్గొన్న సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

### విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే ఆదిమూలం విజ్ఞప్తి

### ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలకరించి వినతలను స్వీకరించిన మంత్రి లోకేష్

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి విజ్ఞప్తి చేశారు. గురువారం అసెంబ్లీ అనంతరం మంత్రి నారా లోకేష్‌ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మర్యాదపూర్వకంగా కలిసి తన నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కారం కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు, స్మశానాలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆధునికీకరణ, పేదలకు ఇంటి పట్టాలు, తుఫానుకు కూలిన వంతెనలు మరమ్మత్తు పనులపై ప్రధానంగా విన్నవించినట్లు వెల్లడించారు. అందుకు సానుకూలంగా స్పందించిన నారా లోకేష్ తప్పక అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.



# బంగారు దొంగిలించిన నిందితులు అరెస్ట్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం రోజు మహిళలు మెడలో నగలు దొంగలించిన అంతర్రాష్ట్రం ముద్దాయిలు మహిళలు ముద్దాయిలను శ్రీకాళహస్తి పట్టణం పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. నేరం జరిగిన వారం రోజుల్లో కేసులను ప్రతిష్టాత్మక తీసుకొని ఛేదించిన శ్రీకాళహస్తి పట్టణం పోలీసులు, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహమూర్తి వారి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో బ్రహ్మోత్సవంలో రథోత్సవం రోజున మహిళలు మెడలో దొంగలించిన చైన్ లను శ్రీకాళహస్తి పట్టణం సిఐ గోపి క్రైమ్ పార్టీ వారు ముద్దాయిలను అరెస్టు చేసి రికవరీ చేయడం జరిగిందని శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహ మూర్తి తెలిపారు. ముద్దాయిలు నుండి 7 బంగారు చైన్లు 105 గ్రాములు సుమారు 8 లక్షలు గల సొత్తును రికవరీ చేయడం జరిగింది.

### ముద్దాయి వివరాలు...

ఎం మీనా లక్ష్మి వ. 29 సంలు భర్త మదన్ మణికంఠ, 4/925, చిట్టి వినాయక నగర్ కోల్ స్ట్రీట్, అంబునగర్, మేలుమలై, మదురై, తమిళనాడు రాష్ట్రం ఏ సాన్నూమణివ, 34 సం.లు భర్త అర్జున్, యు కోయిల స్ట్రీట్, సమయపురం, తిరుచి జిల్లా తమిళనాడు రాష్ట్రం, ముద్దాయిలిద్దరూ కూడా అక్కా చెల్లెళ్ళు. వీరెద్దరూ సంతకలలో బస్సులలో జనాలు రద్దీగా ఉన్న ప్రదేశంలో హ్యాండ్ బ్యాగులు, పర్సులు దొంగిలిస్తూ ఉంటారు. ఎం మీనా లక్ష్మి ఈమెపై తమిళనాడు రాష్ట్రంలో 6 కేసులు ఉన్నవి. జైలు నుండి బెయిల్‌లో బయట రాగా లాయర్ ఖర్చులకు తన సొంత ఖర్చులు నిమిత్తం దొంగతనం చేయుటకు శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలు నుఎంచుకునింది. ఏ పొన్నుమని ఈమె సంతలో పర్సు దొంగలిస్తూ పోలీసులు పట్టుకోగా ఆమెను జైలుకు పంపగా 20 రోజుల్లో బెయిల్ పై బయటకు వచ్చినది. ముద్దాయి లిద్దరూ కూడా అక్కచెల్లెళ్ళు వీరు రధోత్సవం రోజున అనుకున్న పథకం ప్రకారం ఎక్కడైతే రద్దీ ఎక్కువగా ఉంటుందో ఆ ప్రదేశం ఎంచుకొని రథం ఆ ప్రదేశానికి వచ్చినప్పుడు భక్తులలో కలిసిపోయి. తోపులాట జరిగినప్పుడు మహిళల మెడలోని నగలను దొంగలించినారు. వీరు దొంగ లించిన ప్రదేశాలు శ్రీకాళహస్తి పట్టణం నెహ్రూ వీధిలో గల సుదర్శన్ ల్యాబ్ ముందర, తేరు వీధి కోమల రెసిడెన్సి ముందర, నగిరి వీధి వినాయక స్వామి గుడి ముందర నగిరి వీధిలోని సునీల్ నగల అంగడి ముందర, తేరు వీధిలోని నందిని హొటల్ దగ్గర, పెండ్లి మండపం ముందర నగలను దొంగిలించినారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఒక వారంలో ముద్దాయిలను పట్టుకున్నందుకు జిల్లా వి.హర్షవర్ధన్ రాజు అభినందించి రివార్డు ప్రకటించారు. ఎస్పీ ఈ కార్యక్రమంలో క్రీడి గోపి సిఐ వన్ టౌన్, ఎస్సైలు, క్రైమ్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## దేవర్ల మురళికికి ఎమ్మెల్సీ ఇవ్వాలి !

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవళ్ళ మురళికి ఎమ్మెల్సీ ఇవ్వాలని పలువురు వడ్డెర సంఘం నాయకులు కోరారు వడ్డెర సంఘంలో రాష్ట్ర వ్యాప్తంగా అటు వడ్డెర సంఘాన్ని ఇటు తెలుగుదేశం పార్టీని అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక నాయకుడు దేవళ్ళ మురళినే అని



దేవళ్ళ మురళి తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని ఆయన కృషిని గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వడ్డెరలకు కేటాయించే ఎమ్మెల్సీ సీటును దేవళ్ళ మురళి కే ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని కోరారు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 2019 నుంచి 2024 వరకు పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కర్నూలు జిల్లాలో జరిగిన ఉప ఎన్నికల్లో కీలక పాత్ర పోషించి వడ్డెర సంఘం ఓట్లు తెలుగుదేశం పార్టీకి పడే విధంగా ఎంతో శ్రమించాలని అన్నారు పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు బనాయిస్తున్న లెక్కచేయకుండా పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి ప్రజల్లోకి తీసుకెళ్లి అప్పటి జగన్మోహన్ రెడ్డి నిరంకుశ ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలబడ్డారని అన్నారు ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర సంఘంలో అత్యధిక జనాభా తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారు అంటే దానికి కారణం దేవళ్ళ మురళినే అని స్పష్టం చేశారు వడ్డెర కులంలో తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా దేవళ్ళ మురళి వ్యవహరించారని ఇది రాష్ట్రవ్యాప్తంగా అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు దేవళ్ళ మురళి పట్టుదల, కృషిని గుర్తించి ఎమ్మెల్సీ పదవిని ఆయనకే ఇవ్వాలని అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దేరంగుల నారాయణ పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు సాతల సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షుడు దేరంగుల రమేష్ చౌడేపల్లి మండల ఉపాధ్యక్షుడుదేరంగుల జయకుమార్ చౌడేపల్లి మండలం కోశాధికారి చిన్న రెడ్డప్ప బత్తుల చంగల్ రాయప్ప ఎస్ ఆదినారాయణ రాళ్ల ప్రవీణ్ కుమార్ %దీ% నాగప్ప ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడును కోరారు.

## గంకొండపాళ్యంలో నవోదయం 2.0



**పెద్దపంజాణి మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం గంకొండపాళ్యంలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా గురువారం పుంగనూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ పోలీసు వారిచే గ్రామ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి తెలిపారు.నాటుసారా రహిత ఆంధ్రప్రదేశ్, నాటుసారా రహిత గంకొండ పాళ్యంగా తీర్చి దిద్దడం కోసం గంకొండ పాలెం లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని, నాటు సారా తాగడం వలన కలిగే అనర్ధాలను, దుష్పరిణామాలను గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి తాహసిల్దారు అనిల్ కుమార్, సర్పంచ్ మునిరాజ , పెద్దపంజాణి ఎస్సై సహదేవి , హెచ్ఎం ఇందిర, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ రాజన్న,గ్రామ పెద్దలు రామయ్య, రత్నయ్య, హెడ్ కానిస్టేబుళ్ళు నాగరాజ, డిల్లీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు నైతిక విలువలను పెంపొందించుకోవాలి

**విశ్వం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్లు జయచంద్రారెడ్డి, చిట్టిబాబు**

చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ : విద్యార్థులు చిన్నతనంలోనే నైతిక విలువలను పెంపొందించుకోవాలని, అలా చేస్తేనే జీవితంలో ఎదుగుదల సాధ్యమవుతుందని విశ్వం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్లు జయచంద్రారెడ్డి, చిట్టిబాబు వెల్లడించారు. ఈ మేరకు స్థానిక సాంబయ్యకండ్రిగలో ఏర్పాటు చేసిన విశ్వం పబ్లిక్ స్కూల్ 18 వ వార్షికోత్సవాన్ని గురువారం మధ్యాహ్నం స్థానిక నాగయ కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్లు మాట్లాడుతూ ... క్రమశిక్షణతో విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు ముఖ్యంగా తల్లిదండ్రులను, గౌరవించడంతోపాటు నైతిక విలువలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదే క్రమంలో చదువుల విషయంలో అశ్రద్ధ చేయరాదని సూచించారు. 19 సంవత్సరాల క్రితం 200 మంది విద్యార్థులుతో ప్రారంభమైన తమ పాఠశాలలో నేడు 900 మందితో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలోని అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నమ్మకం, విద్యార్థుల కృషితో ప్రతి ఏటా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నట్లు వివరించారు. ఈ కారణంగానే తమ పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చాయన్నారు. సువిశాల స్థలంలో, ప్రశాంత వాతావరణంలో నిర్మించిన తమ పాఠశాలలో విద్యకే కాకుండా క్రీడలు, సైన్స్ ఫెయిర్లు నిర్వహణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎల్సిడి ప్రొజెక్టర్ల ద్వారా విద్యాబోధన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎప్పటిలాగే ఇకపై సైతం తమను విద్యార్థుల తల్లిదండ్రులు ఆదరించాలని వారు కోరారు. కాగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.






# పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు జగన్మోహన్ రెడ్డీ.?

### - తిరుపతి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు రాజా రెడ్డి



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తన తండ్రి ముఖ్యమంత్రి పదవి చేపట్టాకే ప్రజాప్రతినిధిగా జగన్మోహన్ రెడ్డి ఎన్నికైయ్యార్న వాస్తవాన్ని మరిచి పవన్ కళ్యాణ్ పై విమర్శించడం తగదని జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి అన్నారు. గురువారం ఉదయం రాజా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష హెూదా కావాలని జగన్మోహన్ రెడ్డి పదే పదే అడుక్కోవడం ఆయన పదవీ కాంక్షకు నిదర్శనమన్నారు. తొలిసారి ఎమ్మెల్యే అయిన పవన్ కళ్యాణ్ నిబంధనలు గుర్తు చేస్తే పరదాల రెడ్డి ఫ్రస్టేషన్ లో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. పవన్ కళ్యాణ్ కార్పోరేటర్ కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువన్న జగన్మోహన్ రెడ్డి వార్డు మెంబర్ కు ఎక్కువ సర్పంచ్ కు తక్కువని ఆయన ఎద్దేవా చేశారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నట్లు వైఎస్సార్ పేరు చెప్పుకుని జగన్మోహన్ రెడ్డి ఎంపి, ఎమ్మెల్యే, సొంత పార్టీ ఏర్పాటు చేసుకుంది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ విలాసవంతమైన జీవితాన్ని వదిలి రాష్ట్ర ప్రజల కోసం పదేళ్ళు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నిలిచిన నాయకుడని ఆయన చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పేరు చెబితే 11 సిబిఐ కేసులు, కోడికత్తి, గొడ్డలి పోటు గుర్తు వస్తాయని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఆయన చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే గెలుస్తాడన్న గ్యారంటీ లేదని ఆయన తెలిపారు. ఇకనైనా జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై అవాకులు చెవాకులు పేలడం ఆపకపోతే తగిన మూల్యం జనసైనికులు ఇస్తారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు బాబ్జీ, రాజేష్ ఆచ్చారి, కీర్తన, మునస్వామి, ఆముదాల వెంకటేష్, రమేష్ నాయుడు, పవన్, హేమంత్, జానకిరామి రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : డాక్టర్ కోటేశ్వరబాబు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు పురస్కార గ్రహీత డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం నాలుగు మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందిస్తున్న ఆయన గురువారం రేణిగుంట మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ మండలం గాజులమండ్యం, గుత్తివారిపల్లి, అన్నాస్వామిపల్లి గ్రామలలో ఉన్నత పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ మూడు పాఠశాలల్లో మొత్తం 68 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్యాడ్, పెన్నులు వంటి సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ అన్నింటిలో కన్నా విద్య ఎంతో గొప్పదని అలాంటి విద్యను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం వారిలో విద్య పట్ల అసక్తిని కల్పించాలనే సంకల్పంతో ముందుడుగు వేసి ప్రతియేటలా పరీక్షా సామాగ్రితోపాటు నోటుపుస్తకాలు వంటివి పంపిణీ చేస్తున్నానని తెలిపారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాల సాధనతో పాఠశాలకు, ఉన్న ఊరు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అకాక్షించారు. ఈ కార్యక్రమంలో గాజులమండ్యం, గుత్తివారిపల్లి, అన్నాస్వామిపల్లి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, పురుషోత్తం, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**చౌడేపల్లిరూరల్ మేజర్ న్యూస్:** ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది స్థానిక ఆరోగ్య కేంద్రం ముందు ఎన్ ఎం కంటి వైద్య ఆసుపత్రి చెన్నై వారిచే శిబిరాన్ని నిర్వహించారు 14 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక అయినట్లు మండల వైద్యాధికారి పవన్ తెలిపారు అదే విధంగా పదిమంది ఉచిత కంటి అద్దాలకు ఎంపికయ్యారన్నారు వారందరికీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు అబ్బాస్ పీహెచ్సీ చెన్నై ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## కెనుమాకులపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు డాక్యుమెంట్ ఫైలు పంపిణీ



**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కెనుమాకులపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం నలంద విద్యాసంస్థల యాజమాన్యం పిల్లల యొక్క మంచి భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ఎంతగానో వారికి ఉపయోగపడే డాక్యుమెంట్ ఫైల్ ని ప్రతి విద్యార్థికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచి మార్కులలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మెమొంటోస్ అండ్ మెడల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరెస్పాండెంట్ సుధాకర్ రెడ్డి ప్రసంగిస్తూ మన పాఠశాలలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన వారికి ఉచిత విద్యను అందజేస్తామని హామీ ఇస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడుతామని పరీక్షల్లో విద్యార్థులకు మంచి ఉత్తీర్ణత సాధించాలని శుభాశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విశ్వనాద్ నాయుడు,పలువురు టిడిపి నాయకులు, కెనమాకులపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపక బృందం నలంద కళాశాల అధ్యాపక బృందం సుబ్రహ్మణ్యం గణేష్ హరిప్రసాద్ శివకుమార్ పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్

**పలమనేరు మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి



ఆదేశాలమేరకు పలమనేరు కోర్టులో మర్చి 08 వ తేదిన జరగబోవు నేషనల్ లోక్ అదాలత్ గూర్చి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ న్యాయవాదులుతో సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఆదినారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ మాట్లాడుతూ.... కోర్టులో పెండింగ్ లోఉన్న అన్ని క్రిమినల్, సివిల్ కేసులను రాజిమార్గంలో పరిస్కారం చేయాలనీ న్యాయవాదులను కోరారు. పలమనేరు కోర్టు ప్రాంగణంలో రెండు బెంచులు ఏర్పాటు చేయడం జరిగింది. తెలిపారు.ఈ సమావేశంలో పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, సీనియర్ అడ్వకేట్స్, జూనియర్ అడ్వకేట్స్ కోర్టు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం జయప్రదం చేయండి

13

**ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి**




**పలమనేరు మేజర్ న్యూస్ :** ఈనెల 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి పిలుపునిచ్చారు. అందులో భాగంగా గురువారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఐద్వా పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ.... లింగ వివక్ష లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల లింగ వివక్ష చూడకుండా పిల్లలను సమానంగా చూడడంతో పాటు అవకాశాలు కల్పించాలన్నారు. ఆడపిల్లలపై మహిళలపై జరుగుతున్న దాడులను అన్యాయాలను అరికట్టేందుకు ముందుకు రావాలని కోరారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని కోరారు. మహిళలకు పని ప్రదేశాలలోను సమాజంలోనూ రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని గుర్తు చేశారు. శనివారం జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవంకు పెద్ద ఎత్తున మహిళలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి,జయంతి,రత్నమ్మ, ధనమ్మ,కైరునిషా,హరి,నందిని తదితరులు పాల్గొన్నారు.

## తగాదాలో ఉన్న సచివాలయ భవన తాళాలను సర్పంచుకు ఇవ్వకుండా ఎంపిడీవో తీసుకెళ్లడం ఎంతవరకు న్యాయం ?.



**బంగారుపాలెం మేజర్ న్యూస్:** బంగారుపాలెం మండల కేంద్రంలోని. జిల్లేడుపల్లి గ్రామపంచాయతీలో నిర్మించిన సచివాలయ భవన తాళాలను కలెక్టర్ ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ దగ్గర తీసుకుని మండల ఇన్చార్జి ఎంపీడీవో శ్రీధర్ కు జిల్లేడుపల్లి సర్పంచి భారతమ్మకు ఇవ్వాలని, సూచించడం జరిగింది. 06-03-2025 వ తేదీ కాంట్రాక్టర్ మునీశ్వర్ రెడ్డి దగ్గర సచివాలయ భవన తాళాలను మండల ఇన్చార్జి ఎంపీడీవో శ్రీధర్ తీసుకుని స్థానిక సర్పంచి భారతమ్మకు ఇవ్వకుండా తిరిగి భవనానికి తాళాలు వేసుకుని ఎంపీడీవో వెళ్లిపోవడం ఎంతవరకు సబబు అని స్థానిక సర్పంచి భారతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎస్సీ సర్పంచి కావడంతో ఎంపీడీవో చిన్న చూపు చూశారని జర్నలిస్టుల ముందు ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై సచివాలయం భవన తాళాలు తనకే ఇవ్వాలని మండల ఇన్చార్జి ఎంపీడీవోను కోరిన తాను తాళాలను తీసుకెళ్లి పోవడం పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని జర్నలిస్టులను కోరారు.

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి



తిరుపతి మేజర్ న్యూస్ : జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు సూచనలు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ%శీ% కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో గల పూతలపట్టు నాయుడుపేట హైవే రహదారి మరమత్తుల పనులలో భాగంగా నూతనంగా తారు రోడ్డు వేయడం జరిగింది, మిట్టకండ్రిక నుండి ఏయం పుత్తూరు వరకు గల స్పీడ్ బ్రేకర్లను వేయడం మరిచారు దీని కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతూ మరణాలు కూడా సంభవిస్తున్నాయి, వీటిలో ప్రధానంగా మిట్ట కండ్రిగ, రైల్వే స్టేషన్, ఏపీ సీడ్స్ సర్కిల్, ఏయం పుత్తూరు, కూడల వద్ద గల పాత స్పీడ్ బ్రేకర్లు తొలగించడం జరిగింది. నూతనంగా నిర్మించడం మరిచారు, కావున ప్రమాదాలకు నెలవుగా మారడం జరిగింది,ఎల్లప్పుడూ జనసంచారం అధికంగా ఉండటం పైగా స్పీడ్ బ్రేకర్లను పునర్నిర్మాణం చేయకపోవడం వల్ల వాహనాలు అత్యంత వేగంగా ప్రయాణించడం జరుగుతున్నది, కావున శ్రీకాళహస్తి ఆర్డీవో తక్షణమే స్పందించి స్పీడ్ బ్రేకర్ల పునర్నిర్మాణం జరిపి ప్రమాదాలను నివారించవలసిందిగా కాంగ్రెస్ పార్టీ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీకాళహస్ మండల యువజన అధ్యక్షులు నవీన్, మునిరాజా, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

# తుంబ గిరిజనుల కు ఉపాధి అవకాశం కల్పన

**- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** పూతలపట్టు నియోజకవర్గం, బంగారు పాళ్యం మండలం తుంబ గ్రామ పంచాయతీ పరిధి రిజర్వుడ్ ఫారెస్ట్ లో గల కొత్త చెరువు నందు చాపలు పట్టుకుని జీవనాధారం చేసుకొనుటకు గాను టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు, జిల్లా అటవీ శాఖ అధికారి భరణి కి గత నెల 21 తారీకున వినతి పత్రం సమర్పించారు. ఇందులో భాగంగా జిల్లా అటవీ శాఖ అధికారి భరణి బుధవారం తుంబ గ్రామంలోని కొత్త చెరువు ప్రాజెక్టును సందర్శించి, గ్రామంలో ఉన్న యానాదులతో చర్చించి చెరువులో చేపలు పట్టు కొని జీవనం చేసుకొనుటకు అటవీ శాఖ నిబంధనలకు లోబడి గుర్తింపు కార్డులతో కూడిన అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, ఇందులో భాగంగా గిరిజనులు, గ్రామస్తులు ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావుకు, జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారికి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుంబ గ్రామ సర్పంచ్ ఉషశ్రీ, ఉప సర్పంచ్ చిరంజీవి, అటవీ శాఖ ఎఫ్ ఎస్ ఓ మోహన్ మురళి, బీట్ గార్డులు గణేష్, సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు గురు స్వామి యాదవ్, గోవిందయ్య, గిరిబాబు, వీరప్ప, శంకర్, ఎర్రప్ప, గుర్రమ్మ, భాస్కర్, మరియు గిరిజన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణకు సైనికుల త్యాగాలు అజరామరం

**- రాష్ట్ర సైనిక సంక్షేమశాఖ సంచాలకులు బ్రిగేడియర్ వివి రెడ్డి**



చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ : దేశ రక్షణకు సైనికుల త్యాగాలు అజరామరమని రాష్ట్ర సైనిక సంక్షేమశాఖ సంచాలకులు బ్రిగేడియర్ వివి రెడ్డి ప్రశంసించారు. ఈ మేరకు ఆయన తన రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలోని పలు గ్రామాల్లో వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ క్రమంలో వివి రెడ్డి స్థానిక మురుకంబట్టుకు చెందిన వీర సైనికుడు చంద్రశేఖరరెడ్డి సతీమణి కుసుమ, స్థానిక ఓటి చెరువు కు చెందిన నవీన్ కుమార్ సతీమణి ఉమామహేశ్వరి, బంగారుపాళ్యం మండలం పామినివాండ్ల ఊరు కు చెందిన సురేష్ బాబు సతీమణి ఇందిరాల సరిత నివాసాలకు వెళ్లి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కాసేపు ఆయా కుటుంబాలతో ముచ్చటించారు. ధైర్యంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారికి సూచించారు. అనంతరం చిత్తూరు నగరంలోని జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయానికి చేరుకొని మాజీ సైనికుల సమస్యలపై కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందితో చర్చించి పలు సూచనలు, సలహాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వివి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయానికి కొత్త భవనాన్ని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఎందుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతం చొప్పున నిధులను మంజూరు చేస్తాయని వెల్లడించారు. అనంతరం మాజీ సైనికులతో సమావేశ ఏర్పాటు చేసి పది అంశాలపై చర్చించారు కాగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ ప్లేస్ మెంట్ అధికారి బీవీ రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి కే రాఘవులు, మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు పళని, సురేంద్రబాబు, రాజన్, జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రొటెక్షన్ వాచర్ కుటుంబానికి నాలుగు లక్షల పరిహారం

తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్ శ్రీకాళహస్తి అటవీ క్షేత్ర పరిధిలో సింగమాల ఫారెస్ట్ చెక్ పోస్ట్ నందు విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు గత ఏడాది మరణించిన ప్రొటెక్షన్ వాచర్ బి.వెంకటేష్ కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చిన రెండవ విడత పరిహారాన్ని గురువారం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(సిసిఎఫ్) సి.సెల్వం నాలుగు లక్ష రూపాయల పారితోషికాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..వెంకటేష్ పిల్లల చదువుకు అలాగే వారి కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి పి.వివేక్,శ్రీకాళహస్తి అటవీ క్షేత్రాధికారి పి.లోకేష్,,డిప్యూటీ ఆర్.ఓ ఎం.దేవరాజులు, శ్రీకాళహస్తి సెక్షన్ ఫారెస్ట్ బీట్ అధికారి దామోదరం పాల్గొన్నారు.



## పీఈఎస్ అధినేత దొరస్వామి నాయుడు మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే గురజాల జగన్



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** పీఈఎస్ విద్యాసంస్థల అధినేత డా. ఎం.ఆర్ దొరస్వామి నాయుడు మృతికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సంతాపం వ్యక్తం చేశారు. బెంగుళూరులో గురువారం సాయంత్రం మృతి చెందిన వార్త తెలుసుకొని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో పీఈఎస్ విద్యా సంస్థల ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేశారని, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారన్నారు. మారుమూల కుప్పం ప్రాంతంలో పీఈఎస్ వైద్య కళాశాలలు స్థాపించి వైద్య సేవలు అందించారన్నారు. విద్య, వ్యాపార రంగాల్లో ఎందరికో ఆదర్శంగా నిలిచారని.. ఆయన మృతి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు.